నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం మార్చి 3, 2025

భరత్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రంలోనీ హై స్కూల్ సెంటర్లో భరత్ వెల్‌నెస్ సెంటర్‌ను (ఫిజియోథెరపీ) నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు సంపూర్ణ ఆరోగ్యం కోసం వెల్నెస్ సెంటర్లను, యోగ, వ్యాయామలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, నర్సంపేట మా ర్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, నాయకులు ఆవుల శ్రీనివాస్, ఈదునూరు సాయి కష్ణ, కుసుమ చెన్నకేశవులు, ఏజీపీ బండి శివకుమార్, పోలిశెట్టి భాను ప్రకాష్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్రబోయిన శ్రీకాంత్, మహ్మద్ అఫ్జల్ పాల్గొన్నారు.



నగరంలో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలో భద్రకాళి దేవస్థానం పక్కన గల ఇంటిలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మట్టెవాడ సిఐ గోపి తెలిపిన ప్రకారం.. అగ్ని ప్రమాదం జరుగుతుందనే సమాచారం అందుకున్న మట్టెవాడ పోలీస్‌లు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ సిబ్బందికి, కరెంటు సిబ్బందికి సమాచారం ఇచ్చి త్వరితగతిన కరెంటును కట్ చేయించి ఫైర సిబ్బందితో సహా మమేకమై మంటలను అర్పారని తెలిపారు. తద్వారా పక్కన గల ఇండ్లకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చిన్న పిల్లలను ప్రమాదం జరగకుండా పక్కకు తీసుకువచ్చి పక్కనే గల భద్రకాళి అన్నదాన సత్రానికి ప్రమాదం జరగకుండా నివారణ చర్యలు తీసుకున్నామని తెలిపారు. అధికారుల ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది పనిచేశారని, ఇక్కడ స్థానిక ప్రజలు మట్టే వాడ సిబ్బంది, ఫైర్ సిబ్బందిని పెట్రోల్ సిబ్బంది ప్రశంసించడం జరిగిందని మట్టెవాడ సీఐ గోపి తెలిపారు. సబ్ ఇన్స్పెక్టర్ నవీన్, హెడ్ కానిస్టే బుల్ అశోక్, వాసుదేవ్, పోలీసులు కళ్యాణ్ కుమార్, భరత్, వేణుగోపాల్, నరేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నామినేటెడ్ పదవులకు రంగం సిద్ధం

కాంగ్రెస్‌లో ఎవరి ప్రయత్నాలు వారివే..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవులను మార్చి 10వ తేదీలోపు భర్తీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆశావహులు ఎవరికి వారు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు ముందు వరంగల్ ఎనుమాముల మార్కెట్ పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కోడ్ అమలులోకి రావడంతో పాలకవర్గం బాధ్యతలు స్వీకరించలేక పోయింది. ఈ పాలకవర్గంపై పలువురు నేతలు అసంతృప్తితో వున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలువురు నేతలు ఎనుమాముల మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పదవిని ఆశించారు. ఎనుమాముల మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పదవిని ఎస్సీ మహిళకు రిజర్వ్ చేయడంతో కాంగ్రెస్ నాయకులు పులి అనిల్‌కుమార్ సతీమణిని ఈ పదవికి ఎంపిక చేశారు. దీంతో ఈ పదవిని ఆశించిన పలువురు నేతలు తీవ్ర అసంతృప్తితో వున్నారు. ఈ పదవిని వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ ఆశించినట్లు ప్రచారం జరిగింది. ఎనుమాముల మార్కెట్ పాలకవర్గం కూర్పులో వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజక వర్గాలకు ప్రాధాన్యత దక్కింది. ఈ క్రమంలో ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేల అభిప్రాయాకనుగుణంగా పాలకవర్గాన్ని ఎంపిక చేసినట్లు సమాచారం. 'నమిండ్ల' గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డారు. ఈ పదవిని ఆశించినా, మరోమారు భంగపాటు తప్పలేదన్న ప్రచారం జరుగుతుంది. పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ ఎంపి టికెట్‌నాశించినా అదీ దక్కలేదు. దీంతో 'నమిండ్ల' తీవ్ర అసంతృప్తితో వున్నారు.



ఎమ్మెల్సీ రేసులో..

ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 20వ తేదీన జరగనున్నాయి. శాసనసభ, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డ మరో మాదిగ సామాజికవర్గానికి చెందిన నాయకులు దొమ్మాటి సాంబయ్య సైతం ఎమ్మెల్సీ రేసులో వున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ టికె ట్‌నాశించి భంగపడ్డ 'దొమ్మాటి' పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ ఎంపి టికెట్‌నాశించినా టిక్కెట్ దక్కలేదు. నాటి నుండి పార్టీ విధేయతతో వుంటున్నారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటే కాంగ్రెస్‌లో చేరిన దొమ్మాటి సాంబయ్యకు మంచి పదవి దక్కే ఛాన్స్ వుందని ముందు నుండి ప్రచారం జరుగుతున్నా నేటికీ అలాంటి ఛాన్స్ 'దొమ్మాటి'కి లభించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 'మాదిగ'లకు సరైన ప్రాధాన్యత లేదని ప్రచారం జరుగుతున్న క్రమంలో ఎమ్మెల్సీ ఛాన్స్ 'దొమ్మాటి'కి ఇస్తే ఈ ప్రచారాన్ని కొట్టిపడేయొచ్చన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్సీ స్థానం కోసం దళితవర్గానికి చెందిన అద్దంకి దయాకర్ కూడా పోటీపడుతుండడం గమనార్హం. ఇదిలావుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సీఎం సలహదారు వేం నరేందర్‌రెడ్డికి ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వవచ్చన్న వాదనలు వినిపి స్తున్నాయి. అదే జరిగితే మరోమారు 'దొ మ్మాటి'కి భంగపాటు తప్పకపోవచ్చు. ఇది కాకపోతే 'దొమ్మాటి' రాష్ట్రస్థాయి ఛైర్మెన్ పదవిని ఇచ్చి సముచిత ప్రాధాన్యత నివ్వాల్సి వుందని ఆయన అను యాయులు చెబు తున్నారు. ఏదే మైనా నామి నేటెడ్ పోస్టుల భర్తీకి నిర్ణీత కాల వ్యవధిని నిర్ణ యించ డంతో వడి వడిగా నిర్ణ యాలు జరిగే అవకాశం లేక పోలేదు. ఇదిలావుంటే మంత్రి కొండా సురేఖ భర్త, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ఎమ్మెల్సీ బెర్త్ కోసం ప్రయత్ని స్తున్నారు. మంత్రి సురేఖ మంత్రి వర్గంలో వున్నందునా మురళీ ధర్‌రావుకు అవకాశం దక్కుతుందా ? అన్నది సందేహాస్పదంగా మారింది.

నామినేటెడ్ పదవులకు పోటాపోటీ..

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మెన్ పదవులను ప్రకటించారు. ఈ కార్పొరేషన్‌లకు డైరెక్టర్‌లను పూర్తిస్థాయిలో నియమించలేదు. ఈ కార్పొరేషన్లలో డైరెక్టర్‌లను నియమించాల్సి వుంది. కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) పాలకవర్గానికి ఛైర్మెన్‌ను నియమించారే తప్పా డైరెక్టర్‌లను నియమించలేదు. ఈ పోస్టులను వెంటనే భర్తీ చేయాల్సి వుంది. దీంతో కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పోస్టుల కోసం తీవ్ర పోటీ నెలకొంది. 'కుడా' పదవుల కోసం వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాల నుండి తీవ్ర పోటీ నెల కొంది. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల ద్వారా నామినేటెడ్ పద వుల కోసం చోటా, మోటా నేతలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే నామి నేటెడ్ పదవులను భర్తీ చేసే అవకాశముండడంతో కాంగ్రెస్ నేతలు రాజధానిలో మకాం వేసి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.



మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి

నవతెలంగాణ-వరంగల్

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఆదివారం జయంతి వేడుకలు చేపట్టగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరై మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు.అనంతరం ఆయన సేవలను కొని యాడారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ఓ విజయ లక్ష్మి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి పాల్గొ న్నారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ గ్రామానికి చెందిన సట్ల పరశురాం భార్య సట్ల అనిత ఇటీవల అకాల మరణం చెందగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మయాదవ్ ఆర్థిక సాయం, 50కేజీల బియ్యం అందజేశారు.అనంతరం పరశురాంకు మనోధైర్యాన్ని కలిపించారు. ఆమె వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొర్రి కుమారస్వామి, నాయకులు కుమార్ యాదవ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, సీఎంకు 'వెంకటయ్య' కృతజ్ఞతలు

నవతెలంగాణ-వర్ధన్నపేట



ఎన్నో ఏండ్లుగా జిల్లా ప్రజలు ఎదురుచూసిన చిరకాలవంచ స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరతో ఎయిర్‌పోర్ట్ మంజూరు కావడం అభినందనీయమని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ మామూనూర్ ఎయిర్పోర్ట్ మంజూరు అనేది స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు పట్టుదల, కృషి ఫలితంతో సాధ్యమైందన్నారు.



జాతీయ విద్యా సంస్థల్లో కుల వివక్ష తగదు

డీఎస్పీ జిల్లా కన్వీనర్ రవి

నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రతిష్టాత్మకమైన జాతీయ విద్య సంస్థల్లో దళితులపై జరుగుతున్న కుల వివక్షను తీవ్రంగా ఖండిస్తున్నామని డీఎస్పీ హనుమకొండ జిల్లా కన్వీనర్ మైదం రవి అన్నారు. ఆదివారం హన్మకొండలోని డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రవి మాట్లాడుతూ జాతీయ విద్యా సంస్థల్లో దళిత విద్యార్థులు బాలన్మరణలు చేసుకోవడం బాధాకరమన్నారు. దళితులపై కులపరమైన అణచివేత తగ్గడం లేదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. గత నెల 14న కేంద్ర ప్రభుత్వ విద్యా విధానంలో జాతీయ ఐఐటి, ఐఐఎంలో 18మంది కుల వివక్షకు గురై ఆత్మహత్యలు చేసుకోవడం దారుణమన్నారు. వారి మరణాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. దళిత విద్యార్థులు 18 మంది బలవన్మరణాల కేసు సుప్రీంకోర్టు ధర్మాసనానికి రావడం శోచనీయమన్నారు. దళిత విద్యార్థుల మరణాలపై కేంద్ర ప్రభుత్వం వెంటనే న్యాయపరమైన విచారణ చేపట్టి నిందితులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వా ఈ సంఘటనలపై స్పందించి విద్యార్థుల మరణాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు చుక్క రత్నాకర్, మహారాజ్ జిల్లా ట్రెజరీ కొట్టే యేసేఫ్, జిల్లా కార్యదర్శి రాజు, వేలేరు మండల అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఏఐటీయూసీ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ గంగారపు శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఖ్యాత రాజు సతీష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎఐటియుసి బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రటరీ గంగారపు శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్యాథరాజు సతీష్ అన్నారు. ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్క రించుకొని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 25వ వార్డు శాకా సమితి ఆధ్వర్యంలో మహిళలకు స్థానిక సింగరేణి స్కూల్ గ్రౌండ్ లో ఘనంగా క్రీడా పోటీలను ఏఐటీయూసీ బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ, గంగాసారపు శ్రీనివాస్,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు 25వ వార్డు ఇంచార్జ్ క్యాతరాజుసతీష్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ....మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్న తరుణంలో మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయాలని వారిలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని బయట పెట్టేందుకు సిపిఐ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రీడా పోటీల్లో సుమారు 200 మంది మహిళలు పాల్గొని పోటీలను విజయవంతం చేశారని అన్నారు.సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పోరాటాలే కాకుండా సామాజిక కార్యక్రమాలు ప్రతి సంవత్సరం నిర్వ హించడం జరుగుతుందన్నారు.ప్రతిరోజు ఏదో పనిలో ఉండే మహిళలు వారి ఉల్లాసం కొరకు ఈ పోటీలు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు.పోటీల్లో గెలుపొందిన విజేతలకు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు శ్రీకాంత్, జోసెఫ్, పోషం, సీపీఐ నాయకులు సింహాద్రి, కృష్ణ, తిరుపతి, రవి, రజిత, సంధ్య, చందన, స్వప్న,లావణ్య పాల్గొన్నారు.

కొచ్చి తరహాలో మామునూరు ఏయిర్‌పోర్ట్

సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ మామునూరు విమానాశ్రయం కేరళ కొచ్చి ఏయిర్‌పోర్ట్ తరహాలో నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలిచ్చారు. శనివారం సీఎం జూబ్లీ హిల్స్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల ఉన్నతస్థాయి సమావేశంలో ఈ మేరకు సీఎం అధికారులకు పలు సూచనలు చేశారు. వరంగల్ నగరానికి విమానాశ్రయం ఒక అసెట్‌గా ప్రతిష్టాత్మకంగా నిర్మించాలన్నారు. విమానాశ్రయం పనులన్నీ వేగంగా చేయాలన్నారు. విమానాశ్రయానికి సంబంధించిన భూ సేకరణ, పెండింగ్ అంశాల వివరాలను సీఎం అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైన తొందరగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేసి డిజైనింగ్‌కు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ ప్రతి నెల తనకు ప్రగతి నివేదిక అందించాలన్నారు. మామునూరు విమానాశ్రయానికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేలా కృషి చేసిన సీఎంకు ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు మరోసారి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు



కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, సీఎం సలహదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కెఆర్ నాగరాజు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మెన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం

-తెలంగాణ రైతు సంఘం రాష్ట ప్రధాన కార్యదర్శి టీ. సాగర్

నవతెలంగాణ-నర్సంపేట

రాష్ట్రంలో రైతాంగానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. సాగర్ అన్నారు. మండలంలోని రామవరం (లక్నేపల్లి) గ్రామంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయలు కష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతుల్లో వ్యతిరేకత ప్రారంభమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదన్నారు. పంట రుణాలు అందరికీ పంపిణీ చేయలేదనీ, రిజర్వు బ్యాంకు ఆదేశాల ప్రకారం 18 శాతం ఇవ్వాల్సిన పంట రుణాలు 10 శాతం మాత్రమే ఇస్తున్నారన్నారు. రైతులు పంటల సాగుకై ప్రయివేటు రుణాలపై ఆధారపడి అధిక వడ్డీలు చెల్లించాల్సి వస్తుందన్నారు. రుణ ప్రణాళికను ప్రకటించి బ్యాంకులు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం రైతు భరోసాను ఎగవేసే ప్రయత్నం చేస్తున్నదనీ, ఇప్పటికీ రైతు భరోసాను రైతులందరికీ ఇవ్వలేదన్నారు. ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ తీసుకొచ్చి లోపాలను పరిష్కారిస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రకతి వైపరీత్యాల వల్ల రాష్ట్రంలో యేటా 6 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతింటున్నాయన్నారు ప్రభుత్వం రైతులకు పంటల బీమా పథకం అమలు చేసి నష్ట పరిహారం చెల్లిస్తామని ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. వెంటనే పంట బీమా పథకం అమలు చేయాలన్నారు. పత్తికి క్వింటాపై రూ.475, వరికి



రూ.500, కందులుకు రూ.400, సోయాకు రూ.450, జొన్నలుకు రూ.400, మొక్కజొన్న రూ.330 బోనస్ ఇస్తానని ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల రైతులు గిట్టుబాటు ధర కొరవడి అప్పుల పాలౌతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దొడ్డు ధాన్యం పై కూడా బోనస్ ఇవ్వాలనీ, పెండింగ్ బోనస్ ను రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. అన్ని పంటలకు బోనస్ వర్తింపజేయాలన్నారు. మూసేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను తిరిగి తెరవాలన్నారు. కౌలు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. హామీలను అమలు చేయకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్, జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, జిల్లాకమిటీ సభ్యులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, ఎస్కే అన్వర్, పిండి రాములు, అక్కపెల్లి సుధాకర్, కె వీరాచారి లింగాల మల్లయ్య, ఉంద్రాతి వెంకన్న శివ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు కౌంటర్ పిటిషన్ తీసుకోవడంలో పక్షపాతం?

- పర్యవసానంగా పెరుగుతున్న దాడులు..
- ప్రేమవివాహం చేసుకున్న వ్యక్తి ఇల్లు ధ్వంసం..
- పెళ్లి చేసుకుని రక్షణ కోసం సుబేదారి పిఎస్‌కు వెళ్లిన ప్రేమజంట
- అంతకు ముందు రోజు బంధువులపై అక్రమ కేసు?

నవతెలంగాణ-సంగెం

మండలంలోని కాట్రాపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వడ్డెరగూడెంలో ప్రేమ వివాహం చేసుకున్నందుకు ఒక ఇంటిని ధ్వంసం చేసి శాంతిభద్రతలు లేకుండా అధికార పార్టీ ఓవర్గం నాయకులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, అయినా పోలీసులు మాత్రం వారికి కొమ్ము కాస్తున్నారని వడ్డెరగూడెం ప్రజలు ఆరోపిస్తున్నారు. పోలీసులు ప్రేమ పెళ్లి చేసుకున్న వారి కుటుంబ సభ్యులకు ఆశ్రయం కల్పించాల్సింది పోయి వారి బంధువులు చింతలపల్లిలో ఉంటే వారి మీద శనివారం అక్రమ కేసు పెట్టారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. వడ్డెర గూడెంలోని ఆలకుంట ఎల్లయ్య కొడుకు ఆలకుంట





అరుణ్ (22) వల్లపు సాంబమూర్తి కూతురు సుస్మిత (19) ప్రేమించుకుని వివాహం చేసుకున్నారు. అనంతరం రక్షణ కోసం సుబేదారి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆశ్రయం కల్పించాలని వేడుకున్నారు. కానీ సంగెం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న అరుణ్ ఇంటిని సుస్మిత బంధువులు ఇంకొంతమంది వ్యక్తులు ఇంట్లో సామాగ్రిని ఫ్రిడ్జ్‌ని, ద్విచక్ర వాహనాన్ని, ఇంటి మీద పెంకులను, ఆహార సామాగ్రిని, ఇంటి గోడలను, ఇంట్లో ఉన్న అన్ని వస్తువులను శనివారం ధ్వంసం చేశారు. ఈ విషయమై 100కు ఫోన్ చేసినా ఆదివారం సాయంత్రం వరకు కూడా వారి మీద కేసు పెట్టడానికి పోలీసులు తాత్సారం చేశారని, అందువల్ల పెళ్లికూతురు వర్గం పెళ్లి కుమారుని ఇంటిని ధ్వంసం చేశారని పోలీసుల మీద ఆరోపణలు చేస్తున్నారు. మరి పోలీసులకు వారి మీద ఎందుకంత ప్రేమ? వారి కేసు నమోదు చేసినప్పుడు వీరిచ్చిన పిటిషన్ మీద కూడా ఎందుకు కేసు నమోదు చేయలేదని ప్రశ్నార్థకం? ఇలాంటివి అదే వడ్డెరగూడెంలో గతంలో రెండు మూడు జరిగినప్పటికీ పోలీసులు కౌంటర్ పిటిషన్ తీసుకోకపోవడంతో దాడులు జరుగుతుంటే సరిదిద్దుకునే ప్రయత్నం చేయడం లేదనేది గూడెం ప్రజలు ఆరోపిస్తున్నారు. గూడెంలో శాంతి భద్రతలు కరువై అధికార పార్టీ వారికి వత్తాసు పలుకుతూ వారు చెప్పిందే విధంగా పోలీసులు పని చేస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నిజ నిర్ధారణ చేసి ప్రేమ జంటకు ఆశ్రయం కల్పిస్తూ శాంతి భద్రతలను నెలకొల్పాలని పోలీస్ అధికారులను వేడుకుంటున్నారు. ఈ విషయమై నవతెలంగాణ పోలీస్ అధికారులను వివరణ కోరడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లినా, అధికారులకు ఫోన్ చేసినా స్పందించలేదు.



కష్టపడ్డ వారిని గుర్తింపునివ్వాలి

- ఎమ్మెల్యేకు డివిజన్ నాయకుల వినతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ నాయకులు ఎమ్మెల్యే నాగరాజుకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆదివారం టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్, సీనియర్ నాయకుడు మహేష్ ఆధ్వర్యంలో నాయకులు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ తాను 25సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్నానని ఈక్రమంలో అనేక నిర్బంధాలు అక్రమ కేసులు ఎదుర్కొన్నానని అన్నారు. గత 25 సంవత్సరాలుగా తాను చేసిన కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యేకు అందించిన అనంతరం, తనకు రాష్ట్రస్థాయి నామినేట్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా, అందుకు ఎమ్మెల్యే నాగరాజు సానుకూలంగా స్పందించినట్లు మహేష్ తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ నాయకులు ఈర్ల రాజేందర్, ప్రభాకర్, మాణిక్యం, అభిలాష్, సుధాకర్, కుమార్, స్టాలిన్, రాజేష్, దస్రు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగుర్ల

నవతెలంగాణ-వరంగల్

వరంగల్‌లోని శివనగర్‌లో గల ది వరంగల్ డిస్ట్రిక్ట్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్అండ్ సీడ్స్,డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో అసోసియేషన్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యవర్గం పాత కమిటీనే తిరిగి ఎన్నుకుంది. సమావేశంలో ఫర్టిలైజర్స్ అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ జిల్లాలోని మండల కార్యవర్గ సభ్యులు,జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారంతా కలిసి ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శిగా గౌరీశెట్టి నాగరాజు,కోశాధికారిగా నరసింహారెడ్డిని ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు అరుంధతి పరమేశ్వర్,పున్నమి రాజేందర్ రెడ్డి,సరస్వతి రమేష్,ఆకుల హరేందర్,యామిని వెంకట్రావు, కిసాన్ సత్యనారాయణరెడ్డి, గాయత్రి రామ చంద్రారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడిగా పని చేసి అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణంలో కీలక భూమిక పోషించి,ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అసోసియేషన్ బిల్డింగ్‌ను ఎవరు కనివిని ఎరుగని రీతిలో నిర్మాణం చేసి నందుకుగాను, అసోసియేషన్ ఉన్నతికి పాటు పడినందుకుగాను నాయకులంతా హర్షం వ్యక్తం చేశారు.

'విమానయాన శాఖ మంత్రికి కృతజ్ఞతలు'

నవతెలంగాణ-వర్ధన్నపేట



ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుండి వరంగల్ ఏయిం పోర్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా కేంద్ర పౌర విమానాయ శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుకు టీడీపీ వర్ధన్న పేట నియోజకవర్గ ఇన్చార్జి మరియా సురేఖ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వర్ధన్నపేట మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల వరంగల్ వాసుల కల నెరవేరుస్తున్న ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ ఎర్రన్న తనయుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు, కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఎస్ఆర్ స్కూల్‌లో ఘనంగా సైన్స్‌ఫెయిర్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనంకొండ కేయు క్రాస్‌రోడ్ గోపాల్‌పూర్‌లోని ఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెయిర్ (విజ్ఞాన ప్రదర్శన)ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఆర్ జోనల్ ఇన్‌చార్జి రమాసర్వానన్ హాజరై సైన్స్‌ఫెయిర్‌ను పరిశీలించి మాట్లాడారు. ప్రతి మనిషి జీవితంలో సైన్స్ ఒక భాగమైందని, ఆది మానవుని కాలం నుండి అంతరిక్షంలోకి వెళ్లేందుకు మానవుని మేథస్సు అభివృద్ధి చెందిందని తెలిపారు. విద్యార్థుల చేత ఇలాంటి కార్యక్రమాలు నిర్వహింపచేయించడం వల్ల వారిలోని నైపుణ్యాలను వెలికి తీయవచ్చన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ రాబోయే తరానికి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని విద్యార్థులకు గొప్ప సందేశాన్ని అందించారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులచే తయారు చేయబడిన 'సైన్స్ మోడల్స్' ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సరిత , బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

6 ప్రతిష్టాత్మక మారథాన్‌లను పూర్తి చేసిన గండ్ర జ్యోతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



జపాన్ దేశ రాజధాని టోక్యోలో జరిగిన 42 కిలో మీటర్ల మారథాన్‌లో పాల్గొన్ని విజయవంతంగా పూర్తి చేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సతీమణి వరంగల్ జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ప్రపంచంలో ఉన్న 6ప్రతిష్టాత్మక మారథాన్‌లల్లో టోక్యో ఒకటి అయితే ఇప్పటికే చికాగో, బోస్టన్, బెర్లిన్, న్యూ యార్క్, లండన్ మారథాన్‌లలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు. గండ్ర జ్యోతి ఇప్పుడు 6వ చివరి మారథాన్‌లో పాల్గొని ఫినిషర్ మెడల్ సాధించారు.



పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-దామెర

పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఒగ్లాపూర్ గ్రామంలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వ అమలు చేస్తుందని అన్నారు. దేశంలోని ఏ ప్రభుత్వం చేయలేని ఎస్సీ వర్గీకరణ బీసీ కులగలనా చేసి చూపించిందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఐకమత్యంతో ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు రాస మల్ల కిరణ్, పిఎసిఎస్ డైరెక్టర్ దామెర శంకర్, కిన్నెర కోటి,నల్ల రాజు, నల్ల ఉప్పలయ్య కొమురయ్య,చేరాలు తదితరులు పాల్గొన్నారు.



అబాకస్‌లో తృతీయ బహుమతి

నవతెలంగాణ-దామెర

విశ్వం ఎడ్యుకేషన్ వారు 2025 మార్చి 2న నిర్వహించిన జాతీయస్థాయి అబాకస్ వేదిక మ్యాథ్స్ పోటీల్లో దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనగా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలోని వికాస్ హై స్కూల్‌లో రెండో తరగతి చదువుతున్న విద్యార్థి బి అభియాన్ స్టార్ జూనియర్ లెవెల్ వన్‌లో తృతీయ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విశ్వం ఎడ్యుకేషన్ సీఈవో సతీష్, ప్రశాంత్ బహుమతి ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అబాకస్ టీచర్ ప్రణయ, వికాస్ హై స్కూల్ హెడ్మాస్టర్ ఎండీ అక్బర్, శ్రీజ, యాకూబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖ సంగీత దర్శకుడు

మల్లిక్ ఎంవీకే పుట్టిన రోజు వేడుకలు

నవతెలంగాణ-ధర్మసాగర్

మండల కేంద్రంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖ సంగీత దర్శకుడు మల్లిక్ ఎం వీ కే పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, సంగీత ప్రియులు, అభిమానులు మల్లిక్ ఎం వీ కే మండలానికి సినీ రంగాలలో మంచి పేరు ప్రఖ్యాతలు గాంచి, అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ ముదిరాజ్, మల్లిక్ ఎం.వి.కే వీరాభిమాని బేరే మధుకర్, సెక్రటరీ మధు పెండం, వస్ ప్రసిడెంట్ మొగిలి, శ్రీరమేష్ బీసా, సంపత్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీర్వాదం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన రాజిరెడ్డి-కీ.శే. వనమ్మల కుమారుడు విజయ్‌రెడ్డి-కావ్యశ్రీ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చల్లా వెంట బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్లు, చందా కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెంటాల కేశవరెడ్డికి డాక్టరేట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ట్రై సిటీ అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ తెలంగాణ స్టేట్ వైస్ చైర్మన్ రెంటాల కేశవరెడ్డికి సేవారంగంలో ఢిల్లీలో కేం బ్రిడ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను అందుకున్నారు, కేశవరెడ్డి కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మాజీ ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్య వినయ్ భాస్కర్‌తో కలిసి పేదలకు, వలస కార్మికులకు, కుష్టు రోగులకు, ఎయిడ్స్ బాధితులకు నిత్యవసర వస్తువులు అందించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కోవిడ్ సమయంలో రెండు మార్లు కరోనా బారిన పడ్డారు. ఇంటర్నేషనల్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అసోసియేషన్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ వారు కేశవరెడ్డికి కరోనా వారియర్ బిరుదును ఇచ్చారు. డాక్టర్ అందుకున్న కేశవరెడ్డిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి అభినందించారు.

మామునూరు ఎయిర్‌పోర్ట్ ఏర్పాటులో బీఆర్ఎస్ కృషి

మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-నక్కలగుట్ట



మామునూరులో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటులో బీఆర్ఎస్ కృషి ఉందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన ప్రజలను పట్టించుకున్న దాఖలా లేవని, మామునూర్ ఎయిర్‌పోర్ట్ కోసం కేసీఆర్ అప్పటి కేంద్ర మంత్రులను కలిసారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో వరంగల్‌కు రావాల్సిన ఎయిర్‌పోర్ట్ కోసం కృషి చేశారని అన్నారు. బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ కోసం, 24అంతస్తుల ఆసుపత్రి నిర్మాణం కోసం పాటు పడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ మామునూరులో ఎయిర్ పోర్ట్ బిల్లుకు కేంద్రం ఆమోదం తెలపడం బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడిన తీరు తెలంగాణ ఉద్యమాన్ని అవమానపరిచినట్లు ఉందని, 2004లో కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉందని, జీఎంఆర్ గ్రూపులో రాష్ట్ర ప్రభుత్వం 12 నుండి 13శాతం వాటా కలదని,150 కిలోమీటర్లు పరిధిలో ఎయిర్పోర్ట్ ఏర్పాటుకు జీఎంఆర్ నుండి ఎన్‌ఓసి కొరకు ఒప్పించామని తెలిపారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ త్వరలో ముంబై, ఢిల్లీ ఎయిర్పోర్టులను దాటి ఇంటర్నేషనల్ హబ్‌గా మారుతుందని, మామునూరు ఎయిర్‌పోర్ట్‌లో రిపేరింగ్, కార్గో విమానాలు ఏర్పాటు చేయాలని, ఎయిర్ పోర్టుకు నిధులు కేటాయించి, వాణిజ్యపరంగా అభివృద్ధి చేయాలని కోరారు. 2021-22సంవత్సరాలలో కేసీఆర్ హయాంలో 1350ఎకరాలు సేకరించామని, భూములు కోల్పోయిన రైతులకు, పట్టాదారులకు ప్రభుత్వం సత్వరం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 25సంవత్సరాల నుండి రిజిస్ట్రేషన్ ధరలను పెంచలేదని, 1 ఎకరాకి నాలుగు కోట్ల నష్టపరిహారం ఇవ్వాలన్నారు. 100గజాల భూమిని ఖమ్మం రోడ్డుకు ఇవ్వాలని, భూమి కోల్పోయిన రైతు కుటుంబాల్లోని విద్యావంతులకు ఉద్యోగం కల్పించాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సుధీర్ కుమార్, పెద్ది సుదర్శన్ రెడ్డి, రవీందర్ రావు ఎమ్మెల్సీ, ఎన్ వెంకటేశ్వరరావు, మర్రి యాదవ రెడ్డి, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి







నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్‌గా ఆయన అందించిన సేవలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్, పర్యాటక శాఖ ప్రమోషన్ ఆఫీసర్ సూర్య కిరణ్, 108పైలెట్ బాలాజీ, అనిల్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

నక్కలగుట్ట : నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ విద్యుత్ భవన్, నక్కలగుట్ట కార్పొరేట్ కార్యాలయంలో ఆదివారం దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించగా, ఇంచార్జి డైరెక్టర్లు టి.సదర్‌లాల్, టి.మధుసూదన్‌లు దుద్దిళ్ల శ్రీపాదరావుకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యుత్ ఉద్యోగులందరూ దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించిచారు. కార్యక్రమంలో జీఎంలు మల్లికార్జున్, వెంకటకృష్ణ, సత్యనారాయణ, కృష్ణమోహన్, ఎస్ఏఓ కళాధర్‌రెడ్డి, డి.ఈ ప్రభావతి, ఏ.ఓ నీలారపు రాజేందర్, సత్యనారాయణ, రత్నాకర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, రవిచంద్ర, రమేష్, ఏ.ఈ పాల్గొన్నారు .

పరకాల : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జన్మదిన వేడుకలు పరకాల ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆర్డిఓ డాక్టర్ కె నారాయణ ఆధ్వర్యంలో శ్రీపాదరావు చిత్రం పటానికి పూలమాలవేసి కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీపాదరావుని ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు శాసనసభ స్పీకర్‌గా ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు. మచ్చలేని రాజకీయ నేతగా ఆయన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు.

మానసిక ప్రశాంతతకు రిసార్ట్‌లు దోహదం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-దామెర



మానసిక ప్రశాంతతకు రిసార్టులు దోహదపడతాయని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం దామెర మండల కేంద్రంలో రెడీస్ హోటల్ అండ్ రిసార్ట్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరానికి కూతవేటు దూరంలో దామెర గ్రామంలో ఆధునిక అంగులతో నిర్మించిన రిసార్ట్ యజమాన్యం ఫోటోగ్రాఫర్స్ జిల్లా అధ్యక్షుడు గాదె లింగమూర్తిని ఆయన ప్రశంసించారు. మానవుని జీవితం పూర్తిగా యాంత్రికంగా మారుతున్న నేటి సమాజంలో, మానసికంగా ఉల్లాసంగా ఉండడానికి సెలవు రోజుల్లో ఇలాంటి రిసార్ట్‌లను సందర్శించి మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలన్నారు. ప్రజలు ఇలాంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి,సీనియర్ నాయకులు బీరం సుధాకర్‌రెడ్డి, బిల్లా రమణారెడ్డి, జక్కుల రవీందర్, పిఎసిఎస్ డైరెక్టర్ దామర శంకర్, దురిశెట్టి బిక్షపతి,పోశాలు, రమేష్, మాజీ సర్పంచ్ శ్రీ రామ్ రెడ్డి జిల్లాలోని ఫోటో వీడియో గ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

ఎంఈవో రాజిరెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, తమ భవిష్యత్తుకు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంఈఓ రాజిరెడ్డి సూచించారు. ఆదివారం భీమారం చింతగట్టు బిజెఆర్ గార్డెన్‌లో డైమండ్ పబ్లిక్ స్కూల్ అన్యువల్ డే కార్యక్రమాన్ని శాలిగ్రహం పేరుతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం బంధు వెంకట్, యాట మహిపాల్‌రెడ్డి, జగదీష్, కనకరాజు హాజరయ్యారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హసన్పర్తి ఎం.ఈ.ఓ. రాజిరెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. స్కూల్ ఆవిర్భవించి మూడేండ్లు అయిన సందర్భంగా స్కూల్ అన్యువల్ డే కార్యక్రమానికి శాలిగ్రం పేరుతో ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులందరూ భవిష్యత్తులో తల్లిదండ్రులను గౌరవిస్తూ సమాజంలో క్రియాశీలకమైన వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-ఆత్మకూరు



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. ఆదివారం రమేష్ ఆధ్వర్యంలో పెద్దాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల బూత్ స్థాయి నాయకుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ఉన్న దళితుల సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎస్సీ వర్గీకరణ అమలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. బీసీల అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రధాన్యత అని బీసీల రిజర్వేషన్లు గణనీయంగా పెంచి వాటి అమలుకు కార్యచరణ చేపట్టిందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్‌రెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యులు కక్కెర్ల రాజు, ముద్దం సాంబయ్య, కంచె రవికుమార్, ఎండీ గఫూర్, మార్క రజనికర్, ఏరుకొండ రవీందర్‌గౌడ్, అర్షం వరుణ్‌గాంధీ, పర్వతగిరి రాజు, అంబటి రాజస్వామి, ఎంకతాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



నిట్‌లో ముగిసిన స్ప్రింగ్ స్ప్రీ-25 వేడుకలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఎన్ఐటీ వరంగల్‌లో స్ప్రింగ్‌స్ప్రీ 2025 వేడుకలు మూడో రోజు చివరి రోజు ఆదివారం ఘనంగా ముగిసాయి. ఈ సంబరాల్లో విద్యార్థులు, కళాకారులు, ప్రేక్షకులు విశేషంగా పాల్గొని, కళాత్మకత, బుద్ధిబల పరీక్షలు, సంగీతం, నాటకం, ఫ్యాషన్, వినోదంతో కూడిన అనుభూతిని ఆస్వాదించారు. పోలారాయిడ్ ఫోటోగ్రఫీతో పోలారాయిడ్ ఫోటోలు ద్వారా తమ జ్ఞాపకాలను సజీవంగా దాచుకునే అవకాశం పొందారు. స్ట్రీట్ ఫోటోగ్రఫీ పోటీ తో కేవలం 15 నిమిషాల్లో వీధి జీవితం, సంస్కృతి గుణాత్మకంగా ఫోటోల్లో బంధించి, ఫ్రేమ్ ఆఫ్ ఫేమ్‌లో ప్రదర్శించారు. క్యూ ఫ్యాక్టర్ క్విజ్ ఎన్ఐటిడబ్ల్యూ పూర్వ విద్యార్థి ఆభాస్‌దాస్‌గుప్తా నిర్వహించిన క్విజ్ పోటీ చరిత్ర, క్రీడలు, పాప్ కల్చర్ తదితర విభాగాల్లో ఆసక్తికరమైన ప్రశ్నలతో ఉత్కంఠగా సాగింది. ప్రసిద్ధ గాయకుడు నిఖిల్ డిసౌజా తన అద్భుతమైన సంగీతంతో శ్రోతలను మైమరపించాడు. అనంతరం అల్లూర్ ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చివరిగా డీజే నైట్‌తో ఉత్సాహభరితంగా ముగిసిన వేడుకలు, సాయంత్రం ఆలస్యమైనా సందడి తగ్గకుండా సాగాయి. స్ప్రింగ్‌స్ప్రీ-2025ఎన్ఐటీ వరంగల్‌లో యువత కళలు, సాహిత్యం, సంగీతం, నాటక రంగాల్లో తమ ప్రతిభను చాటుకునేందుకు ఓ వేదికగా నిలిచింది.



అటెండర్‌కు మంత్రి సీతక్క పదవీ విరమణ శుభాకాంక్షలు

నవ తెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం కడిపికొండ గ్రామానికి చెందిన బస్కె రాణి కొన్ని సంవత్సరాలుగా మున్సిపాలిటీలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తూ మూడేండ్ల క్రితం నుండి ములుగు మున్సిపాలిటీ, మంత్రి సీతక్క కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆమెను మంత్రి సీతక్క శాలువాతో సత్కరించారు. అనంతరం అయినవోలు మండల పరిధిలోనీ ఎన్.వి ఖుషి రీసార్ట్‌లో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సన్మానసభలో కుటుంబ సభ్యులతో పాటు పలువురు అధికారులు ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

పరకాల సీఐ క్రాంతికుమార్

నవతెలంగాణ -పరకాల



ఈనెల 8వ తేదీన పరకాల కోర్టులో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకుని తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని పరకాల సిఐ క్రాంత కుమార్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పరకాల సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పరకాల సివిల్ కోర్టులో ఈనెల 8వ తేదీన జాతీయ లోక్‌అదాలత్ ఉండనున్నందున కేసులు ఉన్నవారు కానీ, మీకు తెలిసిన ఎవరికైనా కేసులో ఉన్నట్లయితే వారికి అవగాహన కల్పించి కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కక్షిదారులను రాజీపడి కేసులను తొలగించుకునే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. జాతీయ లోక్‌అదాలత్ సందర్భంగా ఇరువర్గాలు రాజీపడి కోర్టుకు హాజరైనట్లయితే కేసులను పూర్తిగా తొలగించుకునే అవకాశం ఉందన్నారు. యాక్సిడెంట్, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహబంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా అప్పుడు వేసిన నో మాస్క్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ కేసులతో పాటు ఇతర రాజీపడదగిన ఏ కేసులైనా జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాలు రాజీ పడితే తొలగించుకో వచ్చన్నారు. కేసులకు రాజీ కుదురుచుకున్న ఫిర్యాదు దారు, నేరారోపణ ఎదుర్కొంటున్న వ్యక్తి ఇరువురు తమ ఆధార్ కార్డు తీసుకుని ఈ నెల 8న పరకాల కోర్టులోగాని, కేసు నమోదైన పోలీస్ స్టేషన్లో గాని సంప్రదించాలని సిఐ తెలిపారు.

ఆత్మకూరు : గొడవలు వద్దు రాజీలు ముద్దు అని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ సంతోష్ అన్నారు. మార్చి 8న పరకాలలో నిర్వహించే మెగా లోక్ అదాలత్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకుని, వారిపై ఉన్న కేసులను కాంప్రమైజ్ చేసుకుని కోర్టుకు హాజరైతే వాటిని కోర్టు రద్దు చేస్తుందని సీఐ తెలిపారు. ఈ అవకాశాన్ని కేసు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు, నేరస్తులు తమ ఆధార్ కార్డు తీసుకుని పరకాల కోర్ట్‌కు హాజరు కావాలని సీఐ తెలిపారు. లేదా స్థానిక ఆత్మకూర్ పోలీసులు 8712685225, 8712685252 లకు సంప్రదించాలని కోరారు.

ఎల్కతుర్తి : హన్మకొండ కోర్టులో నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలోని, ముల్కనూర్, వంగర, ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ పులి రమేష్ తెలిపారు. కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసుల కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగ తనం కేసులు, కరోనా అప్పుడు వేసిన నో మాస్క్ కేసులు ,డ్రంక్ అండ్ డ్రైవ్ ,ఓపెన్ డ్రింకింగ్ కేసులు, ఇతర రాజీ పడదగు కేసులు, మొదలైనవన్నీ ఈ నేషనల్ లోకదాలత్‌లో కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని తెలిపారు.ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సిఐ సూచించారు.

నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కారణంగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. కావున జిల్లా ప్రజలు గమనించాలని ప్రకటనలో కలెక్టర్ కోరారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

సత్తన్న యువసేన నాయకులు

నవతెలంగాణ-రేగొండ

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సత్తన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు మొట్ల కిరణ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జోరు సుదర్శన్ అన్నారు. ఆదివారంగోరి కొత్తపల్లి మండలంలో చెన్నాపూర్, దామరంచ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు చెన్నాపూర్, దామరంచ పల్లి గ్రామాలలో ఆదివారం ఇంటింటా తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ వార్డ్ మెంబర్ స్థానాలను అధికంగా గెలుచుకోవడానికి సైనికుల్లా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యురాలు సాయిని విజయ, కాంగ్రెస్ నాయకులు పత్తి ప్రభాకర్, చెన్నాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు డోగుల రవీందర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

ఎస్ఐ ఏ కమలాకర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని పస్రా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ఏ కమలాకర్ అన్నారు. ఆదివారం మండలం లోని పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్ల పై మద్యం సేవించి వాహనం నడపరాదని, ర్యాష్ డ్రైవింగ్ చేయొద్దని, అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించొద్దని, ట్రిపుల్ రైడింగ్ అత్యంత ప్రమాదకరమని చెప్పానరు. వాహనాల్లో పరిమితికి మించి ప్రజలను తీసుకెళ్లద్దని సూచించారు. అడుగడుగునా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించినా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.



కాళేశ్వరంలో సందర్శకుల సందడి

నవతెలంగాణ-కాళేశ్వరం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం సందర్శకుల సందడి నెలకొంది. ముందుగా సందర్శకులు గోదావరి తీరంలో స్నానాలు ఆచరించి గోదారి మాతకు ప్రత్యేక పూజలు చేఆరు. అనంతరం ఆలయంకు వచ్చి కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి పూజలు చేశారు. వివిధ పూజలు, లడ్డు, పులిహోర విక్రయాల ద్వారా రూ.2,50,000 ఆదాయం సమకూరినట్టు ఆలయ అధికారులు తెలిపారు.

30శాతం నిధులు కేటాయించాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కిరణ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రానున్న అసెంబ్లీ సమావేశాలలో బడ్జెట్‌లో విద్యకు 30శాతం నిధులు కేటాయించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహా య కార్యదర్శి దామెర కిరణ్ కోరారు. ఆదివారం స్థానిక శ్రామిక భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కిరణ్ హాజరై మాట్లాడారు. పెండింగ్ స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్, మెస్ కాస్మొటిక్ చార్జీలు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. అదిలాబాద్, కరీంనగర్, జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎన్నికలు ఉన్న జిల్లాలకు మాత్రం స్కాలర్‌షిప్స్ రీయింబర్స్‌మెంట్ విడుదల చేసిందన్నారు. మిగా జిల్లాల్లో ఎందుకు విడుదల చేయ లేదని ప్రశ్నించారు. ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు యాజమాన్యం విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందికి గురిచేస్తున్నాయని ఆరోపించారు. తద్వారా వారు విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లా డుతూ.. జిల్లాలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న కాలేజీ హాస్టల్స్‌కు గురుకులాలకు సొంత భవనాలు వెంటనే నిర్మించాలని కోరారు. ఈ నెల 5 నుండి జరిగే ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో కనీస మౌలిక సౌకర్యాలు కల్పిం చాలని అన్నారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్, జిల్లా కమిటీ సభ్యులు వికాస్, శ్రావణ్,కుమార్,రాకేష్,రచన,అస్ర,సాగర్,నితీష్ తదితరులు పాల్గొన్నారు.

తునికాకు సేకరణకు వేళాయే...



నవతెలంగాణ-భూపాలపల్లి

తునికాకు సేకరణకు వేలయింది. వేసవి సీజన్ ప్రారంభం కావడంతో తునికాకు సేకరణతో చేతినిండా పని లభించనుంది. ఏటా వేసవిలో వందలాది మందికి నెలరోజులపాటు ఆదాయ వనరుగా ఉంటుంది. మార్చి నుంచి తునికాకు సేకరిస్తారు. వాటిని కట్టలుగా కట్టి కల్లాల్లో ఆరబెడుతారు. జిల్లాలో ఈసారి తునికాకు ఆశాజనకంగా కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ ఆకు సేకరణ ప్రక్రియను ప్రారంభించక పోవడంతో కూలీల ఉపాధిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆశించినస్థాయిలో యూనిట్లు అమ్ముడు పోకపోవడంతో మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఈనెల చివరి వరకు లేదా ఏప్రిల్ మొదటి వారంలో ఆకు సేకరణను ప్రారంభించే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

భూపాలపల్లి డివిజన్‌లో 19 యూనిట్లకు119 కళ్ళాలు, 19,800 లక్ష్యం కాగా, మహదేవపూర్ డివిజన్‌లో 16 యూనిట్లు 112 కళ్లాలలో 19,600 లక్ష్యంగా అధికారులు అంచనా వేశారు. తునికాకు సేకరణకు అవసరమైన ఏర్పాట్లను అటవీ శాఖ ఎట్టకేలకు చేపట్టింది. జిల్లాల వారీగా తునికాకు యూనిట్లకు టెండర్లు ఆన్లైన్‌ద్వారా చేపడుతున్నారు. ఈ నెల 27న మొదటి విడత ప్రారంభించనున్నారు. ఈ నెల 6న రెండో విడత, 17న మూడో విడత టెండర్లు ఆన్లైన్లో నిర్వహించనున్నారు. కాళేశ్వరం జోన్ పరిధిలో అత్యధికంగా తునికాకు యూనిట్లు ఉన్నాయి. భూపాలపల్లి, మహదేవపూర్ అటవీ డివిజన్లలోమొత్తం 35 యూనిట్లకుగాను 39,400 లక్ష్యం. ఈ సీజన్‌లో అటవీ అధికారులు కొంత ఆలస్యంగానే గత నెల 24న మొదటి విడత టెండర్ల ప్రక్రియను ప్రారంభించారు. ఇందులో గుత్తేదారులు ముందుకు రాకుంటే వచ్చే నెల చివరి వారంలో రెండు, మూడు సార్లు టెండర్లు నిర్వహించినా.. ఇంకా అవసరం అనుకుంటే ప్రత్యేకంగా నాలుగోసారి కూడా తునికాకు యూనిట్లకు టెండర్లు నిర్వహిస్తారు.

జిల్లాలో 3 చోట్లా టెండర్‌లు..
ఒక్క చోట మాత్రమే టెండర్ ప్రక్రియ పూర్తి
ఈ నెల 6,17న మరో రెండు టెండర్‌లు
నెల రోజులపాటు గ్రామస్థులకు ఉపాధి
జిల్లాలో 129 గ్రామాలు 50వేల కుటుంబాలు
ఒక్కో కుటుంబానికి రూ.20 వేల నుంచి
రూ.30 వేల ఆదాయం



అదనపు ఆదాయం....

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మూడు చోట్ల టెండర్లు ఉన్నాయి. ఇందులో భూపాలపల్లి మండలంలో13 గ్రామాలు, మహాముత్తారం మండలంలో 41 గ్రామాలు, పలిమెల మండలంలో 14 గ్రామాలు, మహదేవపూర్ మండ లంలో 23 గ్రామాలు, కాటారం మండలంలో 20గ్రామాలు, మల్హర్‌రావు మండలంలో 18 గ్రామాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 129 గ్రామాల నుండి సుమారు 50వేలమంది తునికాకు సేకరణలో పాల్గొని ఉపాధి పొందుతా రు. అయితే గ్రామీణ నిరుపేద కుటుంబాలు వేసవి సీజన్‌లో తునికా కు సేకరిస్తూ అదనంగా ఆదాయం పొందుతున్నారు. ఇప్పటికే యాసంగి సీజన్ వ్యవసాయ పనులు ముగించుకున్న గ్రామీణులకు తునికాకు సేకరణ మంచి ఉపాధి మార్గం గా మారింది. నిత్యం ఒక్కొక్కరు రూ.500 నుంచి రూ.800 వరకు సంపాధించే అవకాశం ఉంది. కానీ, యూనిట్లు సేల్ కాకపోవడంతో తూనికాకు సేకరణపై ఆసక్తి కనిపించడం లేదు. ఈసారి కట్ట ధరను రూ.2.25 నుంచి రూ.3 వరకు పెంచిన ప్రయోజనం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కట్ట ధర ఐదు రూపాయలు ఇవ్వాలని కోరుతున్నారు. ఒక్కొక్కరు 20వేల నుండి 30 వేల వరకు ఆదాయం పొందుతారు. సుమారు నెల పాటు బీడీ ఆకును సేకరించిన అనంతరం వచ్చే వానాకాలం పనుల్లో నిమగ్నమవుతారు.

కట్ట రేటు ఐదు రూపాయలు పెంచాలి

తునికాకు 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ఇవ్వాలి. కొమ్మకొట్టే పనులను ప్రారంభించి పూర్తి చేయాలి. ఈ ప్రాంతంలో వరి పంట తర్వాత రెండో పంటగా తునీకాకు పంట ఉంటుంది. పేద ప్రజలకు ఉపాధి కల్పించే తునికాకు సేకరణను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది. ఫిబ్రవరి నెల పూర్తి అయిన కొమ్మ కొట్టే పనులు పూర్తి చేయలేదు.కొమ్మ కొట్టించకపోతే ఆకు ఏపుగా రాదు. దిగుబడి తగ్గిపోతుంది.కొమ్ముకొట్టే పనులు ప్రారంభించకపోవడం గిరిజనులపై వివక్షకు నిదర్శనం. పేద ప్రజల పట్ల వారి ఉపాధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం స్పష్టంగా కనబడుతుంది. కావున వెంటనే కొమ్మ కొట్టే ప్రక్రియ పూర్తి చేయాలి. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న బోనస్ చెల్లించాలి. కల్లేదార్ల కమీషన్ పెంచాలి.దీంట్లో ప్రభుత్వం ఏ మాత్రం నిర్లక్ష్యం చేసిన సమరశీలి పోరాటాలకు శ్రీకారం చుడతాము.



– పోలం రాజేందర్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం
జయశంకర్ భూపాలపల్లి జిల్లాకార్యదర్శి

అన్ని తునికాకు కల్లాలలో సేకరణ చేయాలి

జిల్లాలో అన్ని తునికాకు కల్లాలలో సేకరణ చేపట్టాలి. భూపాలపల్లి జిల్లాలో 2 డివిజన్లో 30 యూనిట్లు, 188 కల్లాలు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 50 వేల కుటుంబాలకు 30 రోజులపాటు పని దొరికే అవకాశం ఉంది. లోడింగ్, అన్ లోడింగ్, కల్లేదారులు, గిరిధవార్లకు ఇలా అనేకమంది ఉపాధి కల్పించే అటువంటి ఎంతో ప్రాధాన్యత కూడిన తునికాకు సేకరణ కు పాలకుల ఆదరణ కరువైంది. కొమ్మ కొట్టి 45 రోజులలో ఏపుగా తునికాకు వస్తుంది. అప్పుడే తునికాకు సేకరణదారులకు ఎక్కువ లబ్ది చేకూరే అవకాశం ఉంటుందని కావున వెంటనే ఆ పనులను ప్రారంభించాలి. అట్లాగే 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు చెల్లించాలలి. యూనిట్లు సేల్ కాకపోతే ప్రభుత్వమే ఫారెస్ట్ శాఖ ద్వారా తునికాకు సేకరణ చేపట్టాలి. జిల్లాలో ఉన్న 188 కల్లాల పరిధిలో తునికాకు సేకరణ చేపట్టాలి.



-మేకల రాజు, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ సభ్యులు

ఆయకట్టుకు నిరంధించాలని బీఆర్ఎస్ ధర్నా

నవతెలంగాణ-రేగొండ



ఎస్ఆర్ఎస్పి కాలువల ద్వారా చివరి ఆయకట్టు వరకు రైతులు పండించే పంటలకు నిరంధించాలని రైతుల పక్షాన ఆదివారం భూపాలపల్లి పరకాల ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేంద్ర ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో కాలువ ద్వారా నీరు అందించకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చివరు ఆయకట్టు వరకు రెండు పంటలకు నీర అందించిన ఘనత టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లడిపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, వడ్లకు 500 రూపాయల, బోనస్ ప్రకటించాలని, ఎస్సార్ఎస్పీ నీటిని కాలువల విడుదల ద్వారా చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. పంటలకు ఎస్సారెస్పీ కాలువలు ద్వారా నీరు అందాక రైతులు పంటకు కోసం తెచ్చిన అప్పులు తీర్చలేమని గోరికొత్తపల్లి మండలానికి చెందిన బందారి రవి గడ్డి మంది తాగి మృతిచెందినట్టు చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హింగే మహేందర్ జీ, సామల పాపిరెడ్డి, కోలేపాక బిక్షపతి, గంపల లింగన్నదగ్గు వెంకటేశ్వర్‌రావు, కోటి,రవీందర్,బండి రమేష్ గౌడ్,దాట్ల రాజేందర్, బిక్య నాయక్, గజ్జెల రామకృష్ణ,రొంటాల ప్రశాంత్, బొల్లారపు రాజు,గంగుల సుదర్శన్ రెడ్డి, మేకల మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు
తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వ్యతిరేకించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని పసరలో రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం ముసాయిదా విడుదల చేసింది ఈ ముసాయిదాను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల చట్టాలు వ్యతిరేకిస్తూ రైతాంగం ఒక సంవత్సరం ఆందోళన చేసి నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకొని ప్రధాని రైతులకు క్షమాపణ కూడా చెప్పారు .ఇప్పుడు కార్పొరేట్ శక్తులు కనుకూలంగా ఉండే మార్కెట్ విధానాన్ని తెచ్చి ఎమ్మెస్పీ ధర పార్లమెంట్లో చట్టం తెమ్మని గత సంవత్సరం నుండి రైతులు ఆందోళన చేస్తున్న మద్దతు ధర చట్టం చేయకుండా ,దొడ్డిదారిన జాతీయ మార్కెట్ చట్టం తెచ్చి దేశంలోని రైతులను నష్టం చేసే అంశమని పేర్కొన్నారు. స్వామినాథన్ కమిషన్ ప్రకారము ఉత్పత్తి ఖర్చుకు ఒకటిన్నర రేట్లు అదనంగా ధర ఉండాలని నిర?యిస్తే దాన్ని అమలు చేయకుండా దొడ్డి దారిలో తీసుకొచ్చే మార్కెట్ విధానాన్ని సవరణలు చేయాలని వ్యవసాయ నిపుణులతో చర్చించి తయారు చేయాలంటే డిమాండ్ చేశారు లేని యెడల రైతుల సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సోమ మల్లారెడ్డి అంబల పోషాలు గుండు లెనిన్ రామస్వామి త్యాగం సూర్యనారాయణ కొట్టెం క షా?రావు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్వాస అందక ఆగిన పసి ప్రాణం


సకాలంలో అందని వ్యాక్సిన్లు
వైద్యశాలలో కొరవడిన మందులు
రోగుల పట్ల వైద్యులు సిబ్బంది నిర్లక్ష్యం
పసి ప్రాణాలు పోతున్న పట్టించు కోని వైద్యాధికారులు

నవతెలంగాణ-వాజేడు



గొంతులో(నంజు) నిమ్ము ఉండి శ్వాస అందక 55 రోజుల పసి కందు ప్రాణం ఆగిన ఘటన వాజేడు మండలం లో జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం... వాజేడు మండలం కేంద్రం లోని గుడిసెల కేంద్రం లో నివాసం ఉంటున్న గోగు బాలకృష్ణ,భారతి దంపతులకు మూడవ సంతానంగా పాప జన్మించింది. నెలన్నర 45 రోజులకు వేయాల్సిన వ్యాక్సిన్ల కోసం వాజేడు ప్రభుత్వ హాస్పిటల్‌కి వెళ్లగా హాస్పిటల్‌లో వ్యాక్సిన్లు అం దుబాటులో లేవని, మళ్ళీ వారం రమ్మని వైద్య సిబ్బంది తెలిపారని, మరల వై ద్యులు చెప్పిన గడువు అనంతరం వెళ్లిన అదే సమాధానం రావడంతో ఇంటికి వెనుదిరిగి వెళ్ళిపోయినట్లు పాప తల్లిదండ్రులు తెలిపారు. పాప ఆరోగ్యం లో తేడాలు గమనించి, ఏటూరునాగారం ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లగా, పరీక్షించిన వైద్యులు జలుబు, ఛాతి, గొంతు లో నిమ్ము వుంది,వెంటనే హన్మకొండ ఎంజిఎమ్‌కి వెళ్లాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు.ఆర్థిక స్తోమత లేకపోవడంతో స్థానికంగా వుండే ఆర్ఎంపి వద్ద వైద్యం చేయించుకోగా, ఆదివారం తెల్లవారు జామున శ్వాస అందక ఇబ్బంది పడుతున్న పాప ను గమనించిన తల్లిదండ్రులు వాజేడు ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించే క్రమంలో నే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారాని తెలిపారు.

టీకా అందుబాటులో లేకపోవడం వల్లే : గోగు బాలకృష్ణ, పాప తండ్రి



పాపకు 45రోజులకు వేసే టీకా అందుబాటులో లేకపోవడం వల్లనే అనారోగ్యం పాలై మరణించింది. తగు చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలి.

వ్యాక్సిన్ వల్ల కాదు : డాక్టర్‌మధుకర్, వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

పాప జలుబు, జ్వరం ఇతర కారణాల వల్ల చనిపోయింది. వ్యాక్సిన్ వల్ల కాదు. వ్యాక్సిన్ అందుబాటులో లేనిది వాస్తవమే. ములుగు హాస్పిటల్ నుండి వాజేడుకి వ్యాక్సిన్ రావడం లేటు అయింది.

మేడారంలో సందర్శకుల సందడి



నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం సమ్మక్క సారలమ్మ ను దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు చత్తీస్గఢ్ మహారాష్ట్ర నుంచి భక్తులు ప్రైవేట్ వాహనాల్లో తరలివచ్చారు. జంపన్న బాబు స్థాన ఘట్టాల వద్ద బ్యాటరీ వద్ద పుణ్య స్థానాల ఆచరించి కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అనంతరం గద్దెల వద్దకు చేరుకొని వనదేవతలకు ఇష్టమైన పసుపు కుంకుమ చీరే సరే ఒడి బియ్యం ఎత్తు బంగారం సమర్పించి ప్రత్యేకముక్కులు చెల్లించారు. పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఎండోమెంట్ అధికారి జగదీష్ (జగన్) లు దగ్గర ఉండి వనదేవతలకు సులభంగా దర్శనమయ్యే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించారు. భక్తులు మొక్కులు అనంతరం దగ్గరలోని అటవీ ప్రాంతానికి వెళ్లి వంటావార్పు చేసుకుని విందు భోజనాలు ఆరగించారు. అనంతరం ఎవరి ఇళ్లల్లోకి వారు సురక్షితంగా వెళ్ళిపోయారు.



మేడారంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు

నవతెలంగాణ -తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం వనదేవతల సన్నిధిలో "7వ తెలంగాణ స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్" పోటీలు, సూర్యచోటోకాన్ కరాటే అకాడమీ చైర్మన్ పాయం సురేష్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభమ య్యాయి. ముఖ్యఅతిథిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు, మంత్రి సీతక్క కుమారుడు ధనుస్సరి సూర్య, పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఏటూరు నాగారం ఐటిడిఏ ఏటీడీవో క్షేత్రయ్య, మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు పాల్గొని ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు టోర్నీ నిర్వాహకులు కోచ్ లకు, కరాటేలో ఉత్తమ ప్రతిభ కనిపించిన విద్యార్థులకు మోమెంటో, సర్టిఫి కెట్లు, బెల్టులు ప్రధానం చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన కోచ్ లకు కూడా శాల్వాల్ కప్పి సన్మానించారు. కరాటే నేర్చుకోవడం ద్వారా వ్యక్తిగత రక్షణకు తోడ్పడుతుందని వారు అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారులు కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ చుట్టూకాన్ కరాటే అకాడమీ ఫౌండర్, టెక్నికల్ డైరెక్టర్ పాయం సురేష్, పూజారులు రానా రమేష్, యూత్ అధ్యక్షులు సిద్ధబోయిన భోజారావు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు పీరిల వెంకన్న, సిద్ధబోయిన సురేందర్, కరాటే మాస్టర్లు చందా హనుమంతరావు, నాలి స్వామి, మైపతి సంతోష్, కురుసం రవి, అల్లెం అశోక్, గొంది మొగిలి, హనుమంతు కృష్ణ తేజ, ఇరుప బాలాజీ, కరాటే వివిధ జిల్లాల కోచ్‌లు పాల్గొన్నారు.

శ్రీపాదరావు సేవలు నేటి తరానికి స్ఫూర్తి దాయకం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు నేటి తరానికి స్ఫూరిదాయకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం ఐడీఓసి కార్యాలయంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శ్రీపాదరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భేగా కలెక్టర్ మాట్లాడుతూ దుద్దిళ్ళ శ్రీపాద రావు ప్రజా సేవకు అంకితమై, ప్రజాస్వామ్య పరిరక్షణకు విశేషంగా కృషి చేసిన గొప్ప నాయకుడని కొని యాడారు. ఆయన చేసిన సేవలు నేటి తరానికి సూార్తిదాయకమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భేగాశ్రీపాద రావు సేవలను స్మరించుకున్నారు. ప్రజా సంక్షేమం కోసం చేసిన కృషిని కొనియాడుతూ, సమాజంలో మార్పుకు తీసుకురావడానికి ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.శ్రీపాద రావు జీవిత ఆశయాలను కొనసాగించేందుకు మనందరం కృషి చేయాని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, డీఎల్పిఓ వీరభద్రయ్య, గ హ నిర్మాణ శాఖ ఏఈ రాయలింగు తదితరులు పాల్గొన్నారు.

దుద్ధిళ్ల శ్రీపాదరావు సేవలు మరువలేనివి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-టేకుమట్ల



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనసభకు వన్నె తెచ్చిన మాజీ స్పీకర్, దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం శ్రీపాధరావు జయంతి సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. మండల అధ్యక్షుడు సతీష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... శ్రీపాదరావు న్యాయవాదిగా ప్రజలకు మంచి సేవలు అందించారని అన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానంలో సర్పంచ్‌గా రెండు సార్లు ఎన్నికై ఆ తర్వాత మహాదేవపూర్ సమితి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని గుర్తుచేశారు. మొట్ట మొదటిసారి మంథని నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా పోటీ చేసి విజయం సాధించి మూడుసార్లు శాసన సభ్యునిగా ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం ఓటమి చెందినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. ఆయన మరణించినా ఇప్పటికీ ప్రజల హృ దయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ప్రతీఒక్కరూ శ్రీపాదరావు ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

ఎడ్లపల్లిలో శ్రీపాదరావు జయంతి వేడుకలు

మల్హర్‌రావు : మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు జంగిడి సమ్మయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు బత్తుల తిరుపతి,తొగరి శంకర్,బాలాజీ రాజేందర్, అక్కిన వేణి మాంతయ్య జోడు చంద్రయ్య,కామ వెంకటేశ్వరరావు,వావిలాల బాపు, మంథని లచ్చయ్య, శ్రీనివాస్,మంథని రాజ్ కుమార్,మద్దెల రాజబాబు, ఎండి సిరాజు, బూత్ కమిటీ సభ్యుడు లక్ష్మీరాజం, చింతకింది సుదీర్ పాల్గొన్నారు.

ఘనంగా.. పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని చీటూరు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చీటూరు పదవతరగతి బ్యాచ్ 2000-2001 విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కలుసుకుని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. తమ విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులను శాలువా, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహులు, గురువులు వీరయ్య, ధర్మయ్య జనార్దన్, ప్రకాశం , పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే కడియంకు ఆహ్వానం

- ఈనెల 6నుంచి అంగరంగ వైభవంగా వేడుకలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రెండో తిరుపతి పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరిని దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి ఆదివారం ఆహ్వానించారు. ఈనెల 6నుంచి అంగరంగ వైభవంగా జరిగే ఈవేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవ దీవెనలు, ఆశీర్వాదాలు పొందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ చిర్ర నాగరాజు, మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, ధర్మకర్తల మండలి సభ్యులు గోలి రాజశేఖర్, వేముల వెంకటేశ్వర్లు, గణగోని రమేష్, ఎనగందుల రత్నాకర్‌రెడ్డి, చల్లా వెంకటరమణాదేవి, పుల్యాల నారాయణరెడ్డి, మోతే మహేష్, తాళ్లపల్లి బుచ్చయ్య, కొలిపాక రాజు, చెట్కూరి రవి, పులికాసి రాజయ్య, ఎడమ అశోక్, తదితరులు పాల్గొన్నారు.



ఎండిన పంటలకు ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గఢ్

మండుతున్న ఎండలకు ఎండిపోతున్న పంట పొలాలకు వెంటనే నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. ఎండిపోతున్న పంట పొలాలను మండలంలోని తమ్మడపల్లి(జి)గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైతు రాపర్తి సోమయ్య పంట పొలాలను ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎండిపోతున్న పంట పొలాలకు ప్రభుత్వం వెంటనే కాలువల ద్వారా నీరందించి ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో ఎండిన పంట పొలాలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. గోదావరి జలాలతో మండలంలోని చెరువులు కుంటలు నింపి రైతుల పంట పొలాలకు నీరందించాలన్నారు. చెరువులలో నీరు తగ్గడంతో సాగునీరు సక్రమంగా అందకపోవడంతో, బోరు బావులు ఎండి రైతులకు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరి పొలాలకు సక్రమంగా తడులు అందక ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సాధ్యమైనంత వరకు కాలువల ద్వారా నీరందించి పంట పొలాలను ఆదుకోవాలన్నారు. ఎండిన పంట పొలాలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య, ఎండి షబానా, వేల్పుల చిన్న రాములు, పెద్ద రాములు, వేల్పుల రవి, గంగరాజు, నాగరాజు, వడ్లకొండ సుధాకర్ రాజు, చంద్రు నరసయ్య, శంషాద్దీన్, గుండెబోయిన రాజు, నక్క అజయ్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాసరెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



అమెరికా పర్యటనలో భాగంగా కాలిఫోర్నియాలో ఉన్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి ఆదివారం అమెరికాలో గల తమ నివాసంలో ప్రముఖ వైద్యులు హనుమాండ్ల రాజేందర్‌రెడ్డి, హనుమాండ్ల రాజారామ్ మోహన్‌రెడ్డితో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసేవ, ఆరోగ్య రంగంఅంశాలపై మంత్రితో కలిసి ఎమ్మెల్యే చర్చించారు. తెలంగాణ రాష్ట్ర ప్రవాస భారతీయుల మధ్య సంబంధాలు మెరుగుపడేందుకు, బలోపేతం అయ్యేందుకు సమావేశాలు దోహదపడాలని తెలిపారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని మంచుప్పుల గ్రామ మాజీ సర్పంచ్ బానోతు యాకూబ్ నాయక్ తండ్రి బాలునాయక్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గుడికుంట తండా లో గల యాకూబ్ నాయక్ స్వగృహంలో బాలు నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాలు నాయక్ మృతి గుడికట తండాకు, బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. ఈకార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ ధారావత్ మోహన్ గాంధీ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య నాయకులు కారుబోతుల వేణుతోపాటు తండావాసులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో జరిగిన పలు వివాహ కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

బస్టాండ్‌లో మెరుగైన సౌకర్యాలు

- దాతల సహకారంతో ఫ్యాన్లు, సీసీ కెమెరాల ఏర్పాటు

నవతెలంగాణ-పాలకుర్తి

బస్టాండ్లను పునరుద్ధరించడంతోపాటు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పోలీసులు దాతల సహకారంతో బస్టాండును అభివృద్ధి చేస్తున్నారు. పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సైలు దూలం పవన్‌కుమార్, ఎం.లింగారెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్ బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఐదు ఫ్యాన్లను, ప్రయాణికులు కూర్చోవడానికి బెంచీలను బహుకరించారు. బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు జరగకుండా నివారించేందుకు మండలంలోని గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య మూడు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం పట్ల సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సైలు దూలం పవన్ కుమార్, ఎం.లింగారెడ్డిలు అభినందించారు. ఈసందర్భంగా దాతలు గంట రవీందర్, మాచర్ల పుల్లయ్యలు మాట్లాడుతూ బస్టాండు అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నివారణకు దోహదపడుతుందన్నారు. బస్టాండును అనతి కాలంలోనే పునరుద్ధరించడంతోపాటు సౌకర్యాలు కల్పించడంలో పోలీసులు అదే తరహాలో దృష్టి పెట్టడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య తో పాటు కంట్రోలర్ పాల్గొన్నారు.



ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి
- ఎండిన పంట పొలాలను పరిశీలించిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎంత మంది రైతులు ఎన్ని ఎకరాలు నష్టపోయారని గుర్తించి ఎకరానికి రూ.50వేల నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గంలో శేవ్వ సోమయ్య ఎండిన పంట పొలాలను సీపీఐ(ఎం) బందం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ సోమయ్య ఎకరం పొలం పండించడానికి సుమారు ఆరు బోర్లు వేసి రూ.నాలుగు లక్షల అప్పు చేశాడని, రైతు పంట పండించడానికి ఎంత తపన ఇబ్బంది పడుతున్నారనే ఈ విషయాన్ని బట్టి అర్థమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదని , దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాగా సేవ చేస్తున్నామని కల్లబొల్లి మాటలతో కాలం వెల్లదీస్తుందన్నారు. పాలకుర్తిలో ఉన్న రిజర్వాయర్ గత ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు ప్రారంభించినను , నేటి ప్రభుత్వం పూర్తి చేయక, చెరువులు, కుంటలు నింపకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. ప్రభుత్వాలు రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని ఆవేదనా వ్యక్తం చేశారు. రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. చెరువులు, కుంటలు నింపితే రైతుల పంటలు ఎండిపోయేవి కాదన్నారు. రైతులు కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కడుతున్నారన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సుమారుగా 40 శాతం పంట పొలాలు ఎండిపోయిన పరిస్థితి ఏర్పడిందని. మార్చి 15 నాటికి భూగర్భ జలాలు మరింత అడుగంటి పోయే ప్రమాదం ఉందన్నారు. దేవాదుల సామర్థ్యం పూర్తిస్థాయిలో వినియోగించుకోక పోవడం వల్ల రైతులకు శాపంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దేవాదుల నీరు అందించి రైతుల పంట పొలాలు ఎండిపోకుండా చూడాలని, లేనిఎడల రైతులను ఏకం చేసి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, కనుకచారి తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలి



- సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి:మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండిపోయిన వరి పంటలను ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ బచ్చన్నపేట మండలం సముద్ర మట్టానికి అత్యంత ఎత్తయిన ప్రదేశమని ఈమండలం ఎప్పటికీ కరువు కాటకాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటారని, గత ఐదారు సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా పడక భూగర్భ జలాలు అడుగంటి పోయాయని ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో గతంలో అనేక సందర్భాలుగా బొమ్మకూరు, వెల్దండ, లద్నూర్ డ్యాంలను నింపి దేవాదుల కాలువల ద్వారా చెరువులు, కుంటలు నింపాలని బచ్చన్నపేట స్థానిక తహసిల్దార్‌కు వినతి పత్రాల ద్వారా తెలియజేసిన ప్రభుత్వం పట్టించుకోకపోవడం మూలంగా మండలంలోని రైతాంగం బోరు, బావులలో నీరు లేక ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం వలన రైతులు వేసిన వరి పంటలు మొత్తం ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్ట పోయారని, ప్రభుత్వం వెంటనే ఎండిపోయిన పంటలను పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా ఎన్యుమరేషన్ చేయించి ఎకరానికి రూ.50వేల చొప్పున రైతాంగానికి అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిఎడల సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రైతాంగాన్ని కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, నాయకులు పోత్కనూరి కనకాచారి, కుడుదుల సిద్దయ్య, జేరిపోతుల జగన్, కడకంచి బాలరాజు, గంధ మల్ల కిష్టయ్య, కొలుగూరి శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

గోదావరి నీటితో చెరువులు కుంటలు నింపాలి

- ఎకరానికి రూ. 50వేలు నష్టపరిహారం అందించాలి
- సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బోడ నరేందర్

నవతెలంగాణ-జనగామ



గోదావరి నీటి ద్వారా చెరువుకుంటలను నింపి ఎండుతున్న పంటలను కాపాడాలని సీపీఐ(ఎం) జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం జనగామ మండలం మరిగడి గ్రామంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండిపోయిన వరి పంటలను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి బోడ నరేందర్ మాట్లాడుతూ జనగామ మండలం ఎప్పటికీ కరువు కాటకాలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ఐదారు సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా పడగా భూగర్భ జలాలు అడుగంటి పోయాయన్నారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో గతంలో అనేక సందర్భాలుగా బొమ్మకూరు, వెల్దండ, లద్నూర్ డ్యామ్‌లను నింపి దేవాదుల కాలువల ద్వారా చెరువులు, కుంటలు నింపాలని జనగామ జిల్లా కలెక్టర్, స్థానిక తహసిల్దార్ ఇరిగేషన్‌కి వినతి పత్రాల ద్వారా తెలియజేశామన్నారు. రైతుల వినతిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం మూలంగా మండలంలోని 21 గ్రామాల రైతాంగం బోరు, బావులలో నీరు లేక పంటలు ఎండుతున్నాయన్నారు. ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడం వలన రైతాంగం తీవ్రంగా నష్ట పోయారని, ప్రభుత్వం వెంటనే ఎండిపోయిన పంటలను పరిశీలించి సంబంధిత అధికారుల ద్వారా సర్వే చేయించి ఎకరానికి రూ.50వేల చొప్పున రైతాంగానికి అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతులు ఎకరాకు రూ.30వేలు పెట్టుబడి పెట్టి ఉన్నారని, ఉన్న పంటలు పండాలంటే దేవాదుల కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఒక్క గ్రామానికి వారం రోజులు చొప్పున మండలంలో ఉన్న ప్రతి గ్రామానికి నీటిని విడుదల చేయాలన్నారు. లేనిఎడల సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో రైతాంగాన్ని కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోత్కనూరి ఉపేందర్, నాయకులు బోడ రాములు, కూరాకుల శ్రీను, బాల్నే మల్లేష్, కాసాని గట్టయ్య బండి సుధాకర్, గుగులోతు రాములు, రైతులు పాల్గొన్నారు.



షూటింగ్ బాల్ సౌత్ జోన్ జాతీయ స్థాయికి క్రీడాకారుల ఎంపిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

షూటింగ్ బాల్ సౌత్ జోన్ జాతీయ స్థాయికి జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మార్చి 1, 2 నల్లగొండ జిల్లాలో జరిగే 4వ సౌత్ జోన్ జాతీయ స్థాయి పోటీలకు జనగామ జిల్లా నుండి 9 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు పేర్కొన్నారు. సబ్ జూనియర్ విభాగంలో సీహెచ్.అక్షయ, పి.వర్ష, సీహెచ్.భవాని, బి.ఇందు, వి.కార్తీక్, జూనియర్ విభాగంలో హెచ్.వర్షిణి, జి.సాత్విక, కె.ప్రభాస్, సీనియర్ విభాగంలో అనిత, సీహెచ్. సాంబరాజు, ఎంపికైనట్లు తెలిపారు. వీరి ఎంపిక పట్ల జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ బాధ్యులు, చైర్మన్ ఇనుగాల యుగేంధర్ రెడ్డి, అధ్యక్షులు మంద రమేష్, ఉపాధ్యక్షులు బొజ్జపల్లి సుభాష్, పురుమాని రజాక్, భూక్య సుధాకర్, పీఈటీలు సుధాకర్, రాజు, రమేష్, సఫర్, దిలీప్, అజయ్, రణదీప్, చందర్, స్నేహితులు, క్రీడాకారులను అభినందించారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ..

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని చీటూరు గ్రామానికి చెందిన ఎర్ర ఏల్లేష్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆదివారం వారి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ ఐల మల్లేశం పరామర్శించి 50 కిలోలా బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నాకిర్త మల్లయ్య, మబ్బు కుమార్, గడ్డం యాకయ్య, గడ్డం రవి, గడ్డం మల్లయ్య, ఎర్ర రామయ్య, ఎర్ర మల్లయ్య, నగరం సురేష్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదిన ం సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు కెమిడి యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా రాజయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు స్వీట్ , మిఠాయి, పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, మండల నాయకులు శేఖర్, ఎడ్ల రాజు, వీరయ్య, గండి యాదగిరి, శ్రీవారి, ప్రదీప్, వెంకట్ రెడ్డి, భాగ్యలక్ష్మి విష్ణు, లక్ష్మీనారాయణ, సోమిరెడ్డి, సుధీర్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదినం సందర్భంగా ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు జన్నతుల సుధీర్‌రెడ్డి, నల్ల మైసయ్య, వంగ సతీష్, లింగమూర్తి, కొయ్యడ భాస్కర్, రావుల మల్లికార్జున్, మాజీ వార్డ్ సభ్యులు జగ్గం అశోక్, నర్సింగ శ్రీను, మండల సంయుక్త కార్యదర్శి నల్ల కుమార్, ఎండీ.రియాజ్ , నెల్లుట్ల యూత్ అధ్యక్షులు గొంగల్ల రాజు, మండల సోషల్ మీడియా నల్ల విజయ్, నల్ల సుధీర్, ఎదునూరి నరేష్, నల్ల విల్సన్, నల్ల నరసయ్య చీటూరి అమత్, నల్ల కమలాకర్, పింటు, కర్ణాకర్, కొయ్యడ శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.



యాకయ్యకు సీపీఐ(ఎం) నాయకుల పరామర్శ..

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ మనవడు చిట్యాల యాకయ్య (ఇంజనీర్) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మాకు కనకా రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదర్, కనకాచారిలు ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఇమ్మానుయేల్ రాజ్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



నియోజకవర్గ పరిధిలో ఆదివారం కరుణాపురం గ్రామానికి చెందిన నాగరాజు మోహన్ ముదిరాజ్-ఆశల కుమారుడు మురళీక్రిష్ణ ముదిరాజ్-వెన్నెల వివాహ వేడుకకు టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ సింగపురం ఇందిర కుమారుడు, కాంగ్రెస్ యువ నాయకులు సింగపురం ఇమ్మనుయేల్‌రాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి మౌనిక, మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, బాలరాజు, నియోజకవర్గ, మండలాల ముఖ్యనాయకులు, యువ నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని బమ్మెర గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) మండల నాయకుడు సోమసత్యం-ఉమా దంపతుల కుమారుడి వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలను అందజేశారు. వివాహ వేడుకలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, నాయకులు వీరమనేని ఏయా కాంతారావు, భూమా రంగయ్య, గోనె మహేందర్ రెడ్డి, నీరటి చంద్రయ్య, మాదరాజు యాకయ్య, కారుపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

బీరప్ప కళ్యాణ మహోత్సవానికి విరాళం..



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామంలో జరుగుతున్న కొలిచిన వారి కొంగుబంగారం కురుమల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీ బీరప్ప కళ్యాణ మహోత్సవానికి బిజెపి నాయకులు బెజాడి బీరప్ప దేవుని కల్యాణ మహోత్సవానికి రూ.ఒక లక్ష పద కొండు వేల నూట పదకొండు దేవాలయ కమిటీకి కుల పెద్దలకు అందించారు. ఈకార్యక్రమంలో కుల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

కేసు నమోదు

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని చెన్నూరులో ఓఇంట్లో పీడీఎస్ బియ్యం నిల్వ ఉన్నాయన్న సమాచారంతో ఎస్సై లింగారెడ్డి ఆదివారం చెన్నూరు గ్రామాన్ని సందర్శించి బియ్యాన్ని పట్టుకున్నారు. ఈసందర్భంగా ఎస్సై లింగారెడ్డి మాట్లాడుతూ చెన్నూరు గ్రామానికి చెందిన గోపాగాని వెంకటయ్య ఇంట్లో సుమారు 23 బస్తాల్లో అక్రమంగా నిల్వ ఉన్నాయని తెలిపారు. అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచిన మండలంలోని నర్సింగాపురం తండాకు చెందిన భూక్య టీక్యాపై కేసు నమోదు చేశామని, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పీడీఎస్ బియ్యాన్ని ఎవరు అమ్మినా, విక్రయించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్

నవతెలంగాణ-మహబూబాబాద్

కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంపును ఆదివారం నిర్వహించారు. ఈఉచిత వైద్య శిబిరంలో సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ జి బాలు నాయక్, డాక్టర్ ఎస్.నాగార్జున రెడ్డి, పాల్గొని 105 మందికి షుగరు బీపీ, కీళ్ల ఎముకలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ సలహాదారు మైస నాగయ్య మాట్లాడుతూ మైత్రి మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్స్ ఉచిత వైద్య శిబిరంలో 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా వారికి ఉచితంగా మందులు అందజేయడం వారి సేవ గుణానికి నిదర్శనమన్నారు. ఈసందర్భంగా కాళోజీ వాకర్ అసోసియేషన్ తరఫున మైత్రి హాస్పిటల్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ బాలునాయక్ మాట్లాడుతూ కాళోజీ వాకర్స్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, తరచుగా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డోలి సత్యనారాయణ, ముఖ్య సలహాదారు మైస శ్రీనివాస్, అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య కోశాధికారి సోమ విష్ణువర్ధన్, గూడూరు నాగేశ్వర్‌రావు, మందాటి మధుసూదన్‌రావు, రాచకొండ ఉపేందర్, హట్యానాయక్‌లు పాల్గొన్నారు.



నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు...!

ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్ పంపిణీ చేసిన డాక్టర్ వివేక్

నవతెలంగాణ-బయ్యారం

డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం రాజకీయ వేత్త డాక్టర్ వివేక్ సహకారంతో మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాల, ఇస్లాపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు విద్యార్థులకు అందజేశారు. డిఎస్ఎఫ్ఐ నాయకుడు గూగులోతు సూర్య ప్రకాష్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వివేక్ పాల్గొని మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత చదువు చదివి మంచి ఉద్యోగ అవకాశాలు తెచ్చుకోవాలని కొనియాడారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వున్న నా వంతు సహకారం చేస్తానని స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల సమస్యలు పై జిల్లా కలెక్టర్ ను కలిసి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర నాయకులు శాంతి కుమార్,సాయి కుమార్, శ్రీకాంత్, ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, సోమన్న, రంగన్న గౌడ్, కిసాన్ పరివార్, మండల ఇన్చార్జి విష్ణు నాయక్, శివ వర్మ, కారంపూడి వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, గంగావత్ శ్రీనివాస్, లక్ష్మణ్, మండల నాయకులు దేవేందర్, వినయ్, చరణ్, తరుణ్, విష్ణు, పూర్ణేష్, రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎర్రబెల్లికే ఇవ్వాలి

సామాజిక సాహితీవేత్త కుమారస్వామి

నవతెలంగాణ-తొర్రూర్



రాష్ట్రంలో పదవీ కాలం పూర్తి అవుతున్న నాలుగు ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల స్థానాలకు జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు దక్కే రెండు స్థానాల్లో పార్టీ తరఫున సీనియర్ నాయకుడైన ఎర్రబెల్లి దయన్నకు ఒక స్థానంలో అవకాశం ఇవ్వాలని ప్రముఖ సామాజికవేత్త, సాహితీవేత్త దొనికెన కుమారస్వామి కోరారు. రాజకీయాల్లో సొసైటీ చైర్మన్ గా, ఎమ్మెల్యేగా, విప్ గా, ఎంపీగా, మంత్రిగా అపారమైన అనుభవం ఉండడమే కాకుండా కింగ్ మేకర్‌గా రాజకీయ చతురతతో చక్రం తిప్పి, సమయస్ఫూర్తితో చాకచక్యంగా ఎంతో మంది సాధారణ కార్యకర్తలను పెద్ద పెద్ద నాయకులుగా తయారు చ్నేట్టు చెప్పారు. వారికి పార్టీ పరమైన, రాజ్యాంగ పరమైన ఎన్నో ఉన్నత పదవులను ఇప్పించిన మహా నాయకుడైన ఎర్రబెల్లి దయన్నకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశాన్ని కల్పించాలన్నారు. ఎమ్మెల్యేల ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో బీఆర్ఎస్ అధిష్టానం వ్యూహాత్మకంగా అవలంభిస్తున్న పథకానికి సరైన నాయకుడు ఎర్రబెల్లి దయన్నేనని తెలిపారు అవసరమైతే రాజకీయంగా ఏమైనా చేసి గెలిచి చూపించే దమ్మున్న నాయకుడు ఎర్రబెల్లి దయన్నని దొనికెన అన్నారు.



మృతుని కుటుంబానికి 'రామ్మూర్తి' పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర:

మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన తాటిపాముల శ్రీనివాస్ (54) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి పరామర్శించి, బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేశారు. స్వలాభంమే లక్ష్యం కాకుండా నిరుపేద ప్రజలకు తోడుగా నిలవడంలో ఎంతో ఆనందం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన రీతిలో ఇతరులకు సహాయం చేయాలని సూచించారు. ఆయన వెంట తెలంగాణ యూత్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి కిరణ్ చారి, మాజీ వార్డు సభ్యులు దంతాలపల్లి జనార్ధన్, మద్దెల సురేష్, పల్లె కొమురమల్లు తదితరులు ఉన్నారు.

నల్ల కుంట చెరువు నింపేందుకు చర్యలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నాగారం గ్రామంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు అశ్వరావు పల్లి కుడి కాలువ నుండి వచ్చే నీరు గత కొద్దిరోజులుగా వస్తుంది. నాగారం గ్రామం నల్లకుంట చెరువులో ఉన్న రైతులతో సమస్య ఉన్నందున ఆదివారం మండల అధ్యక్షులు, జనగామ జిల్లా మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, తాజా మాజీ మండల జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కీసర దిలీప్ రెడ్డి ఆదేశాల మేరకు మాట్లాడి నాగారం గ్రామం తాజా మాజీ సర్పంచ్ బొట్ల భాస్కర్, సీనియర్ నాయకులు దండు ఉపేందర్ రైతులతో మాట్లాడారు. నల్లకుంట చెరువులో కాలువ నీటిని నింపారు. నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిదేపాక నాగేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండు జయిచందర్, సీనియర్ నాయకులు, యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎడీఎంఎస్‌పై అసత్య ప్రచారాలు చేయకండి

1500 షోరూంలతో దూసుకుపోతున్న సంస్థ : మరిపెడ డిస్ట్రిబ్యూటర్ రహీమోద్దీన్

నవతెలంగాణ-మరిపెడ



ఎడీఎంఎస్ సంస్థపై కావాలని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని, అలాంటి వారిని సహించేది లేదని ఎడీఎంఎస్ మరిపెడ డిస్ట్రిబ్యూటర్ స్టార్ ఏజెన్సీ రహీమోద్దీన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలుష్యాన్ని నియంత్రిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ భారతదేశంలో 1500 షోరూంలతో ఏడీఎంఎస్ సంస్థ మార్కెటింగ్ రంగంలో దూసుకెళ్తున్న తరుణంలో, కంపెనీ ఆర్థికంగా బలోపేతమవుతున్న క్రమంలో మన సంస్థ ఎదుగుదలను ఓర్వలేని ఇతర ఎలక్ట్రిక్ బైక్ కంపెనీలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారు. ఏడీఎంఎస్ సంస్థ గవర్నమెంట్ అప్రూవల్ సంస్థ అని, దీనిని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు. ఈసంస్థ సుమారు రూ.500 కోట్ల టర్నోవర్‌తో ఎలక్ట్రిక్ ఈ బైక్‌ల రంగంలో దూసుకుపోతుందన్నారు. . మన సంస్థకు 18 రకాల లైసెన్సులు ఉన్న ఏకైక కంపెనీ ఏడీఎంఎస్, ఎవరు అధైర్య పడొద్దని, ఇలాంటి తప్పుడు వార్తలను తిప్పి కొట్టాలని మరిపెడ డిస్ట్రిబ్యూటర్ స్టార్ ఏజెన్సీ రహీమోద్దీన్ తెలియచేశారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

నవతెలంగాణ- మరిపెడ



ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని వారి అభివృద్ధి కోసం అహర్నిశలు ప్రభుత్వం పని చేస్తున్నట్లు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో సీతారాంపురం హౌసింగ్ బోర్డ్ రహమానీయా మసీదులో పవిత్ర రంజాన్ మాసం మొదటి ఉపవాస దీక్ష ఇఫ్తార్ విందును నన్నెసాబ్, గౌసియా బేగం మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్- కేకే బ్రదర్స్, కేకే ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఖలీల్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈఇఫ్తార్ విందు కార్యక్రమానికి విప్ రాంచంచంద్రునాయక్ హాజరై మాట్లాడారు. భిన్నత్వంలో ఏకత్వమనేది భారతదేశం యొక్క గొప్పతనం చాటుతుందన్నారు. భారతదేశంలో దాదాపు 200 పైన మతాలు ఉన్నాయని, చిన్న పెద్ద అన్ని కలిపి అన్ని మతాల సారం ఒకటే. మనిషిని మనిషి ప్రేమించడం అన్నారు.మనిషిని మనిషి పక్క మనిషిని గౌరవించుకోవడం అదేవిధంగా బంధాలు అనుబంధాలు కలిగి ఉండడం ఆబంధాల్ని అనుబంధాల్ని చాటుతుందన్నారు. అ ఎండాకాలంలో రంజాన్ వచ్చేది ఫాస్టింగ్‌లో ఉన్నవారు కొంచెం ఆరోగ్యం కూడా కాపాడుకోవాలన్నారు. ఏదేమైనా మీరంతా ఐక్యంగా ఉంటేనే ఐక్యమత్యాన్ని చాటుతూ రంజాన్ పండుగ విజయవంతం కావాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తాజోద్దీన్, జిల్లా నాయకులు అఫ్జల్, కాలం రవీందర్ రెడ్డి, వి.శ్రీపాల్ రెడ్డి, బానోతు రాంలాల్, గంధసిరి అంబరీష, అశోక్, మసీద్-ఎ- రహమానియా సదర్ సయ్యద్ సర్వర్ సాబ్, అఫ్సర్, బదిజ్జుమా, రజబ్‌అలీ, ఉపాధ్యక్షులు, యాకుబ్‌పాషా, సాజిద్, జహంగీర్, బాసిత్ ఖాన్, హబీబుద్దీన్, గుండగాని వెంకన్న, ముస్లిం మతపెద్దలు, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్
- గిరిజన ఆశ్రమ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ..

నవతెలంగాణ-మరిపెడ



విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని వారికి ఎలాంటి లోటు రాకుండా చూసుకోవాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆదివారం రాత్రి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు విద్యార్థులకు అందుతున్నాయని విద్యార్థులను ఆయన అడుగగా వారంతా అన్ని వస్తున్నాయని సమాధానం చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారంగా అన్ని సౌకర్యాలు విద్యార్థులకు ఇవ్వాలని వార్డెన్ నాగరాజుకు ఆయన సూచించారు. విద్యార్థులకు అనారోగ్య సమస్యలు రాకుండా ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించాలని వార్డెన్‌ను ఆయన ఆదేశించారు. మరొకసారి మధ్యలో వచ్చి రివ్యూ చేస్తానని వెళ్లారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్.కె అఫ్జల్, తదితరులు ఉన్నారు.

సోడా యూనియన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- సీఐటీయూ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కుమ్మరికుంట్ల నాగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

సోడా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సోడా యూనియన్ సంఘం గౌరవ అధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న కోరారు. ఆదివారం సోడా యూనియన్ కార్మికుల సమావేశం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వర్రిపెల్లి శ్రీను అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న హాజరై మాట్లాడుతూ సోడా కార్మికులు రోడ్ల పైన అక్కడక్కడ బండి పెట్టుకొని సోడాలు అమ్ముకోనే క్రమంలో వీరి పైన ఒకపక్క మున్సిపల్ అధికారులు, పోలీసు వ్యవస్థ, షాపుల యజమానులు వారిని రోడ్డుపైన వ్యాపారం చేసుకుంటుంటే వెళ్లగొట్టడం జరుగుతుందన్నారు. అందుకే మున్సిపాలిటీ పోలీసు వ్యవస్థ వారికి అడ్డాలు ఏర్పాటు చేసి వారి వ్యాపారానికి అండగా నిలబడాలని కోరారు. సోడా బండి కార్మికులకు లేబర్ కార్డులు ఇచ్చి 50 సంవత్సరాలు దాటినా ప్రతి యూనియన్ సభ్యునికి రూ.6000 పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వము వారికి ఆర్థిక సాయం కూడా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్, శ్రీను మక్బూల్, ఐలయ్య వెంకన్న, మల్లయ్య ముత్తయ్య భిక్షపతి, చంద్రయ్య ఉప్పలయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇరువురి అంగీకారంతోనే కిడ్నీ మార్పిడి

డీఎంహెచ్‌వో డాక్టర్ మురళీధర్

నవతెలంగాణ-మహబూబాబాద్



కురవి మండలం రాజోలు గ్రామానికి చెందిన ధరావత్ చిట్టిబాబు కిడ్నీ మార్పిడి వ్యవహారంలో ఇరువురు అంగీకారంతోనే కిడ్నీ మార్పిడి జరిగిందని డిఎంహెచ్వో డాక్టర్ మురళీధర్ తెలిపారు. ఆదివారం డిఎంహెచ్వో పర్యవేక్షణలో గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఐసీయూ లో ఉన్న ధారావత్ చిట్టిబాబు అను వ్యక్తిని పరిశీలించారు. అతని పరిస్థితి క్రిటికల్గా ఉన్నదని డ్యూటీ డాక్టర్ తెలియజేశారు. అక్కడున్న పేషెంట్ అటెండెంట్ నవీన్ ని అడగగా కొన్ని రోజులుగా చిట్టిబాబు ఆరోగ్యం క్షీణించి, ప్రైవేట్ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించటం జరిగిందని అన్నారు. డబ్బులు లేని పక్షంలో గవర్నమెంట్ హాస్పటల్‌లో నిన్న అడ్మిట్ చేయడం జరిగిందని తెలిపారు, తను సంవత్సరం క్రితం నల్లెల గ్రామం, గాజేతండాకు చెందిన ధారావత్ చంద్రుకు కిడ్నీ ఇవ్వటం జరిగింది. అప్పుడు వారిద్దరు గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రిలో మూడు నెలల వరకు ట్రీట్మెంట్ తీసుకోవటం జరిగిందని తెలిపారు. ఈ మధ్యన తాగుడుకు బానిసై అనారోగ్యంగా ఉండటంతో ఫిట్స్ రావడం జరిగింది అన్నారు అందుకుగాను వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. ఈ విషయంలో కురవి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ వివరణ ప్రకారం ఇరువురి పరస్పర అంగీకారంతోనే కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స హైదరాబాదులోని, గచ్చిబౌలిలో కేర్ ఆస్పత్రిలో గత సంవత్సరం అక్టోబర్18 న జరిగిందని అన్నారు. ఎంక్వయిరీ ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విరాజిత , సబ్ యూనిట్ ఆఫీసర్ వోబిలిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థులకు పరీక్ష మెటిరియల్స్ పంపిణీ

నవతెలంగాణ-గార్ల:



విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగ అవకాశాలు తెచ్చుకుని తల్లి దండ్రులు కన్న కలలను సాకారం చేయాలని డాక్టర్ వివేక్ అన్నారు.డెమోక్రాటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డిఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో రాజకీయవేత్త డాక్టర్ వివేక్ సహకారంతో మండల కేంద్రంలోని కస్తూర్బా,ఆశ్రమ పాఠశాలల విద్యార్థునులకు ఆదివారం పరీక్షల ప్యాడ్స్, పెన్నులను డాక్టర్ వివేక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం యం.శాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న నా వంతు సహకారం చేస్తానని చెప్పారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని వసతి గహ బాలికల పాఠశాల సమస్యలపై త్వరలోనే జిల్లా కలెక్టర్ దష్టి కి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు కె.సాయి కుమార్, సూర్య ప్రకాష్, బి.శ్రీకాంత్,గిరిజన హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్,సోమన్న, మండల నాయకులు యుగేంధర్,శ్రీను,బి.రాంసింగ్,రమేష్,సామాజిక ఉద్యమకారు టి. శ్రీను,ఎ. వెంకన్న, జి. శ్రీనివాస్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-నర్మెట్ట

పేదలకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. ఆదివారం నర్మెట్ట మండలం లోని మచ్చు పహాడ్ గ్రామంలో బైరగోని లక్ష్మి వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చుకాగా, ఇట్టి విషయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ దష్టికి రాగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నిధి నుండి ₹60,000₹ రూ.. మంజూరైన చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు వారి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించిన నాగపురి కిరణ్ కుమార్ కి అలాగే ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు జడల రమేష్, గొల్లపల్లి అంజయ్య, నాగపురి బాలరాజు, బైరగోని చంద్రయ్య, మీడియా కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ బుర్రరాజు గౌడ్, లింగాల ప్రశాంత్,గుండెటి ప్రసాద్,ఎస్సీ సేల్ అధ్యక్షుడు మోత్కుర్, లక్ష్మయ్య,లింగాల వీరస్వామి, రంగు శ్రీనివాస్, దేవసింగ్, మోత్కుర్ యాదగిరి, నూనవత్ రాజుకుమార్, వెంకట్ రామ్,సిని తదితరులు పాల్గొన్నారు.



శ్రీపాదరావుకు ఘన నివాళి

నవతెలంగాణ-మహబూబాబాద్

మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు, జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో శ్రీపాద రావు చిత్రపటానికిలిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, పూలమాల వేసి నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మచారి, జిల్లా అధికారులు డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఫిషరీస్ వీరన్న, మైనారిటీ అధికారి శ్రీనివాస్, జీఎం ఇండస్ట్రీస్ సత్యనారాయణ రెడ్డి, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి మదన్ గోపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని పొగుళ్ళపల్లి గ్రామంలో నూతనంగా గంగమ్మ తల్లి నూతన దేవాలయం నిర్మించారు. గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి డాక్టర్ అనసూయ సీతక్క పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి కోడలు కుంజ కుసుమాంజలి సూర్య హాజరై గంగమ్మ తల్లికి పాలాభిషేకం చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య , రూప్ సింగ్, వీరమనేని వెంకన్న, వెల్దండి వేణు, హలావతి సురేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్, చొప్పరి కుమారస్వామి, దేగల భద్రయ్య, గంగమ్మ ఆలయ చైర్మన్ చిలక అశోక్, ఆవుల యాకన్న తదితరులు పాల్గొన్నారు.



సందడిగా భట్రాజు ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-తొర్రూరు

జీవిత ప్రయాణంలో నిత్యం బిజీగా గడిపే వారంతా ఒక్కచోట పోగయ్యారు. వత్తి జీవితాన్ని కాసేపు పక్కన పెట్టి బంధువులతో ఆనందంగా గడిపారు. ఆత్మీయ సమ్మేళనం ద్వారా అనుబంధాలను, బంధుత్వాలను పటిష్టం చేసుకున్నారు. ఆరు తరాల బంధు గణమంతా తరలిరాగా కొత్త తరానికి పాత తరాన్ని పరిచయం చేశారు. ఈ అనుబంధాల కలయికకు తొర్రూరులో నిర్వహించిన భట్రాజు కుల ఆత్మీయ సమ్మేళనం వేదికైంది. పట్టణంలోని సాంప్రదాయ ఫంక్షన్ హాల్ లో ఆదివారం భట్రాజు కుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. తొర్రూరు , గుర్తూరు, వెలికట్ట గ్రామాలకు చెందిన భట్రాజు బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ మండలంలోని భట్రాజులంతా ఒక్కచోటికి చేరి సందడి చేశారు. సామాజిక వర్గ అభ్యున్నతికి పాటుపడాలని సంఘ రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్ రాజు కోరారు. ఐక్యతతోనే ప్రభుత్వాలు సమస్యలు పరిష్కరిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుల ప్రముఖులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, కళాధర్ రాజు, కపాకర్ రాజు, భాస్కర్ రాజు, నారాయణ రాజు, దయాకర్ రాజు, విశ్వధర్ రాజు, అశోక్ రాజు, సత్యాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



రవీందర్‌గౌడ్, భరత్‌కు ఎమ్మెల్యే మురళీనాయక్ పరామర్శ

నవతెలంగాణ-గూడూరు

ఇటీవల మండల కేంద్రంలోని మెరుగు భరత్ సౌండ్స్ గోదాం పూర్తిగా దగ్ధమై రూ.పది లక్షల ఆస్తి నష్టం జరిగిన విషయం విధితమే. మెరుగు రవీందర్‌గౌడ్. మెరుగు భరత్‌లను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చందర్‌రెడ్డిలు ఆదివారం పరామర్శించి సంఘటన స్థలాన్ని సందర్శించారు. వీరివెంట గూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టే వెంకన్న, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండీ. రసూల్, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి. టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్, మండల నాయకులు. ఎడ్ల అశోక్ రెడ్డి, షాజహాన్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు నాంచారి వినయ్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న రైతులకు న్యాయం చేయాలి

బహుజన సమాజ్ పార్టీ

నవతెలంగాణ-వెంకటాపురం

మొక్క జొన్న పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని బహుజన సమాజ్ పార్టీ వెంకటాపురం మండలం మండల అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని బర్లగూడెం మొక్కజొన్న రైతు పంటను పరిశీలించారు.అధిక దిగుబడి వస్తుంది అని చెప్పి దిగుబడి రాక నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్ బిఎస్పీ మండల నాయకులు వేల్పుల బాబురావు రైతులు పాల్గొన్నారు.





రివైజ్డ్ పెన్షన్ కోసం విశ్రాంత కార్మికుల ఎదురుచూపు

సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సమ్మయ్య

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

11వ వేజ్ బోర్డులో రిటైర్డ్ అయిన సింగరేణి విశ్రాంత కార్మికులు రివైజ్డ్ పెన్షన్ కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారని భూపాలపల్లి ఏరియా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండేటి సమ్మయ్య అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. సింగరేణి ఉద్యోగం నుండి దిగిపోయి 40 నెలలు గడిచిపోయినా ఇంతవరకు 11వ వేజ్ బోర్డు బేసిక్ ప్రకారంగా పెన్షన్ రివైజ్డ్ చేసి దాని తాలూకు ఏరియర్స్ కూడా కంపెనీ ఇవ్వాల్సి ఉండగా ఇంతవరకు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై సింగరేణి యాజమాన్యం గానీ, యూనియన్ నాయకులు గానీ, సీఎం పిఎఫ్ అధికారులు గానీ పట్టించుకోవడం లేదని విచార వ్యక్తం చేశారు. ఈ విషయమై భూపాలపల్లి ఏరియా జీఎంకు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు . ఇప్పుడున్న టెక్నాలజీ, కంప్యూటర్ కాలంలో కూడా రివైజ్డ్ పెన్షన్ ఇవ్వడం ఇంత ఆలస్యం జరగడం విడ్డూరంగా ఉందని విస్మయం వ్యక్తం చేశారు. 11వ వేజ్ బోర్డ్ విశ్రాంత కార్మికుల రివైజ్డ్ పెన్షన్ విషయంలో వెంటనే జాతీయ సంఘాలు చొరవచూపి, మేనేజ్మెంట్ పై ఒత్తిడి చేసి పెన్షన్, ఏరియర్స్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. మూడేళ్లకోసారి పెన్షన్ రివైజ్ చేయాల్సి ఉండగా 25 ఏళ్ల గడిచినప్పటికీ పెన్షన్ పెంచిన పాపాను పోలేదని సింగరేణి యాజమాన్యంపై ధ్వజమెత్తారు. నాడు సింగరేణి నష్టాల్లో కూరుకుపోయినప్పుడు కంపెనీని ప్రతి ఒక్క కార్మికుడు కష్టపడి లాభాల బాట పట్టించి నష్టాల నుండి గట్టెక్కించడమే కాకుండా, నేడు కోట్లాది రూపాయల లాభం గడిస్తూ ఎంతో కీర్తి , ప్రతిష్టలు పొందడానికి కారణమైన కార్మికులను బాధ పెట్టడం తగదని అన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం, ప్రభుత్వం, జాతీయ సంఘాలు పట్టించుకుని విశ్రాంత ఉద్యోగుల పెన్షన్లను పెంచాలని , వారి ఆరోగ్య కోసం మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గిట్ల రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి, మాడుగుల సమ్మిరెడ్డి, కొండపాక సాంబయ్య, గోలి మోహన్ రెడ్డి ,బందెల భూమయ్య ,ఆషాడం రంగయ్య, రామస్వామి, ముష్కే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను కలిసిన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

నవతెలంగాణ-చిట్యాల

నూతనంగా ఎన్నికైన చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులతోపాటు కార్యవర్గం సభ్యులు శనివారం సాయంత్రం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కాట్రేవుల ఐలయ్య, ప్రధాన కార్యదర్శి కట్కూరి రమేష్ లను సన్మానించినూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులు పలు సమస్యలను తీసుకెళ్లారు. స్పందించిన ఆయన జర్నలిస్టుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొత్తపెల్లి రామ చంద్రమూర్తి, ఉపాధ్యక్షులు పుల్ల రవితేజ కోశాధికారి శ ంగారపు రంగాచారి, కార్యవర్గ సభ్యులు బుర్ర రమేష్, కటుకూరి శ్రీనివాస్, బోళ్ల రాజేందర్, గుర్రపు రాజమౌళి, సరిగో మ్ముల రాజేందర్ సంపత్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ఓసీపీ పనులను భూ నిర్వాసితుల అడ్డగింత

నవతెలంగాణ-మల్హర్‌రావు

టిఎస్ జెన్కో చేపట్టిన భూ ఉపరితల బొగ్గు గనుల తవ్వకాల్లో భాగంగా శనివారం రాత్రి పనులను మండల కేంద్రమైన తాడిచర్లలోని ఎస్సీ కాలనీలోని భూ నిర్వాసితులు అడ్డుకున్నారు.డంపుయార్డు ఏర్పాటుకు భూమి చదును చేస్తున్న సమయంలో నిర్వాసితులు అక్కడికి చేరుకొని పనులను అడ్డుకున్నారు. దీంతో చేసేది లేక ఓసీపి అధికారులు వెనుదిగిరి వెళ్లారు. ఇప్పటికే ఓసీపీ వల్ల దుమ్ము,దూళి గ్రామంలోకి చేరి తినే ఆహార పదార్థాలు కలుషితం అవుతున్నాయని, బ్లాస్టింగ్ వల్ల ఇండ్లు బీటలు బారుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం

పెంకుటిల్లుకు మంటలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని ఓసీపీకి డేంజర్ జోన్లో ఉన్న లింగాల సురేష్ అనే రైతుకు చెందిన టిఎస్ జెన్కో 801 నెంబర్ గల పెంకుటిల్లు ప్ర మాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైన సంఘటన ఆదివారం చోటుచే సుకుంది. స్థానికుల, ఇంటియజమని పూర్తి వివరాల ప్రకారం శనివారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఒకేసారి ఇంట్లో నుంచి నిప్పు పొగలు రావ డంతో కేకలు వేస్తూ కుటుంబ సభ్యులు బయటకు వచ్చి,చుట్టుపక్కల వారి సహాయంతో మంటలు ఆర్పినట్లుగా తెలిపారు.ఈ అగ్నిప్రమాదంలో రూ.10 వేల ఆస్తినష్టం జరిగినట్లుగా బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్థికంగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

పక్షం రోజులుగా ఇక్కడే తిష్ట

కాటారం, మహదేవపూర్ అటవీ ప్రాంతాల్లో పులి సంచారం

దారి దొరకకనా.. ఆవాసం కోసమా..

నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

పులి నివసించడానికి అనువైన ప్రదేశం కాదు.. దట్టమైన అటవీ ప్రాంతం అసలే కాదు.. కానీ, ఎక్కడి నుంచో వచ్చిన పెద్దపులి ఇక్కడే పక్షం రోజులుగా తిష్టవేసింది. ఎటు వెళ్లాలో దారి దొరకకనో లేక స్థిర ఆవాసం కోసం ప్రయత్నిస్తుందో ఏమో కానీ పులి కాటారం, మహదేవపూర్ అడవి ప్రాంతంలో అటు నుంచి ఇటు, ఇటు నుంచి అటు సంచరిస్తుంది. రెండు రోజులకు ఒక చోట ఆనవాళ్లు వదులుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది. ఫిబ్రవరి 10న మహదేవపూర్ రేంజ్ పరిధిలోని కాటారం మండలం నస్తూర్‌పల్లి అటవీ ప్రాంతంలో ఓ రైతుకు పులి కనిపించడంతో పులి సంచారం ప్రచారంలోకి వచ్చింది. రంగంలోకి దిగిన అటవీ శాఖ అధికారులు పులి పాదముద్రలు (ఫ్లగ్ మార్క్స్) గుర్తించి సంచారంపై ఆరా తీశారు. మరుసటి రోజు కాటారం రేంజ్ పరిధిలోని వీరాపూర్ అటవీ ప్రాంతంలో పులి తిరిగినట్లు అధికారులకు ఆనవాళ్లు లభించాయి. అనంతరం మహదేవపూర్ మండలం కుదురుపల్లి, పల్గుల, బీరాసాగర్, గుండ్రాత్పల్లి అటవీ ప్రాంతంలో పులి కనిపించినట్లు పలువురు తెలపడంతో అధికారులు పాదముద్రలు గుర్తించి ట్రాకింగ్ కెమెరాలు ఏర్పాటుచేసి పులి కదలికలపై నిఘా పెట్టారు. కానీ ఎక్కడ కూడా పులి కెమెరాలకు చిక్కిన దాఖలాలు లేవు. మధ్యలో రెండు, మూడు రోజులు జాడా లేకుండా పోయిన పులి రెండు రోజుల క్రితం మహదేవపూర్ మండలం ఏన్కపల్లిలో దర్శనమిచ్చింది. అక్కడి నుంచి ప్రతాపగిరి అడవుల్లోకి పులి చేరినట్లు శుక్రవారం అటవీశాఖ అధికారులు గుర్తించారు. అటవీశాఖ అధికారులు శనివారం ప్రతాపగిరి అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా ఓ వాగు వద్ద నీరు తాగినట్లు పాదముద్రల ఆనవాళ్లు సేకరించారు. నస్తూర్పల్లి అడవి వైపుగా వచ్చినట్లు కొంత దూరం పాదముద్రలు ఉన్నాయని కానీ ఎటు వెళ్లిందనేది మాత్రం స్పష్టత లేదని అటవీశాఖ అధికారులు చెప్పుకొస్తున్నారు.

ఇక్కడిక్కడే తిరుగుతూ..

గతంలో రెండు మార్లు పులి కాటారం, మహదే వపూర్ అటవీ ప్రాంతంలో సంచరించినప్పటికీ ఎప్పుడు కూడా మూడు నాలుగు రోజుల కంటే ఎక్కువగా ఉన్న దాఖలాలు లేవు. కానీ పక్షం రోజులుగా పులి ఇక్కడిక్కడే తిరుగుతూ తచ్చాడుతుండటంతో దారి దొరకక ఎటు వెళ్లలేక ఉండిపోతుందో లేక ఈ అటవీ



ప్రాంతంలో శాశ్వత ఆవాసం ఏర్పాటు చేసుకోవడానికి అనువైన స్థలం కోసం చూస్తుందో అంతుచిక్కకుండా పోయింది. ఒకటి రెండుమార్లు పులి అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న గోదావరి నదిని దాటి చెన్నూరు అటవీ ప్రాంతంలోకి వెళ్లడానికి ప్రయత్నించినట్లు కొన్ని రోజుల క్రితం అటవీశాఖ అధికారులకు ఆధారాలు లభించాయి. కాటారం మండలం గుండ్రాత్పల్లి సమీపంలోని గోదావరి నది దాటడానికి వచ్చిన పులి కుక్కలు వెంటపడటంతో తిరిగి మహదేవపూర్ అడవిలోకి వెళ్లినట్లు ప్రచారం జరిగింది. అటు నుంచి మళ్లిన పులి కాటారం, మహదేవపూర్ మండలాల్లోని అటవీ ప్రాంతాల్లో కలియ తిరుగుతుంది. పులి ఎప్పుడు ఎక్కడ ఉంటుందో ఏ వైపుగా వస్తుందో తెలియక అటవీ ప్రాంతానికి సమీపంలోని గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. పులికి సంబంధించిన కదలికలను పూర్తి స్థాయిలో కనుక్కోవడం అటవీశాఖ అధికారులకు క్లిష్టతరంగా మారింది.

శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య

ఘనంగా శ్రీపాదరావు జయంతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ దివంగత నేత స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీ పాద రావు సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు.శ్రీపాదరావు 88వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం మండలంలోని కొయ్యూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీపాద రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాద రావు ఒకరని కొనియాడారు. ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావున్నారు. ఆయన ఆశయ సాధనను ముందుకు తీసుకువెళ్ళడానికి ఆయన తనయుడు మంత్రి శ్రీధర్‌బాబు కృషి చేస్తున్నారని అన్నారు. మంథని నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ రాష్ట్ర అభివ ద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఆయనకు తోడుగా తమ్ముడు శ్రీనుబాబు చేస్తున్న సేవలు గొప్పవన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దండు రమేష్, తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అయిత రాజిరెడ్డి, యూత్ మండల అధ్యక్షులు గడ్డం క్రాంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రాహుల్, జిల్లా ఎస్టీసెల్ కార్యదర్శి సవేందర్, మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, సంగ్గెం రమేష్, కాంగ్రెస్ మహిళ మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ, మాజీ సర్పంచ్ రాజునాయక్, కాంగ్రెస్ నాయకులు కేశాం పు చంద్రయ్య, జక్కుల వెంకటస్వామి యాదవ్, అజ్మీరా రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో

మల్హర్‌రావు : ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్ల మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎంపీడీఓ శ్యామ్‌సుందర్, తహసీల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. దుద్దిళ్ళ శ్రీపాద రావు ప్రజా సేవకు అంకితమై, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తి దాయకమని, యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శ్రీపాదరావు జీవిత ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలన్నారు. ఎపీడీఓ, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పీఏసీఎస్ కార్యాలయంలో

మహదేవపూర్ : స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాలు కార్యకర్తలు, బ్యాంకు సీఈవో రాజబాపు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పలిమెల మండల మంలో

మహదేవపూర్ : పలిమెల మండలంలోని దమ్మూరు గ్రామపంచాయతీలో బూరుగుడెం గ్రామంలో ఆదివారం దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు పలిమెల మాజీ ఎంపీపీ కురుసం బుచ్చక్క ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె రాంమోహన్ రావు, మాజీ ఉప సర్పచ్ మట్టి మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూరారం గ్రామంలో













మహదేవపూర్ : మహదేవపూర్ మండలం లోని సూరారం గ్రామంలో ఆదివారం ఘనంగా శ్రీ దుద్దిళ్ల శ్రీపాద రావు గారి 88వ జయంతి వేడుకలు గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడక ప్రతాపరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్, ముల్కల శ్రీనివాస్, ఎల్లంకి రవీం దర్, ఓడేటి రాజిరెడ్డి, ఓడేటి లచ్చిరెడ్డి, చల్ల మహేష్, చల్ల రాజేందర్, చల్ల లచ్చిరెడ్డి, కృష్ణ మూర్తి, సత్తయ్య, అశోక్, రత్న రాజిరెడ్డి, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

మహాదేవపూర్ మండలంలో

మహదేవపూర్ : మహదేవపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ఘనంగా దుద్దిళ్ల శ్రీపాద రావు 88వ జయంతి వేడుకలు మహదేవపూర్ మండల అధ్యక్షులు ఎండీ అక్బర్‌ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీపాదరావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బ్లాక్ కాంగ్రెస్ కం అధ్యక్షులు కోట రాజబాబు, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రానిబాయి రామారావు, కాంగ్రెస్ యూత్ రాష్ట్ర విభాగం అధికార ప్రతినిధి విలాస్‌రావు, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కటకం అశోక్, మాజీ ఎంపిటిసి ఆకుతోట సుధాకర్, పార్టీ సీనియర్ నాయకులు వి శ్రీనివాస్ రెడ్డి, రామారావు కాళేశ్వరం మాజీ డైరెక్టర్ కుమ్మం పద్మ, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో ..

కాళేశ్వరం : మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాళేశ్వరం బస్ స్టాప్ ఆవరణంలో ఉన్న శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేసి, పాలాభిషేకాలు చేశారు. అక్కడే ఉన్న పలువురు కార్యకర్తలకు ప్రయాణికులకు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు . జిల్లా కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ,అశోక్, నాగరాజు, మాజీ ఎంపీటీసీ మమత నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవనశర్మ, నాయకులు హైదర్, షకీల్, బాబా, రవి, సంతోష్ తదితరులు ఉన్నారు.

శ్రీపాదరావు విగ్రహం వద్ద అన్నదానం

కాళేశ్వరంలో ఉన్న శ్రీపాద విగ్రహం వద్ద మహదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నేతకారి రమ్య రాజబాబు ఆధ్వర్యంలో శ్రీపాదరావు జయంతి సందర్భంగా అన్నదానం చేశారు. కార్యక్రమంలో పవన్ శర్మ తదితరులు ఉన్నారు.

అన్నారం గ్రామంలో

మహదేవపూర్: మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం మాజీ స్పీకర్ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాజీ అన్నారు ఎంపిటిసి మంచినీళ్ల దుర్గయ్య మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి నగేష్ యాదవ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



రాత్రిపూట పనులు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

డేంజర్ జోన్‌లో నివసిస్తున్న భూ నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించకుండానే తమను మరింత ప్రమాదంలోకి నెట్టేవిధంగా ఓసిపి అధికారులు పనులు చేస్తున్నారని, తాడిచర్ల కాపురం గ్రామాల హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేశారపు రవి ఆదివారం కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. డేంజర్ జోన్‌లో నివాసం ఉంటున్న నిర్వాసితులకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఇండ్ల పక్కన మట్టి డంపింగ్ చేయడానికి రాత్రి సమయంలో పనులు చేస్తున్న విషయాన్ని గమనించిన భూ నిర్వాసితులు సంబంధిత అధికారులతో వాగ్వాదం చేసి వెనక్కి పంపించారని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంగా నిర్వాసితులకు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా పనులు చేయడంతో ఇండ్లపైకి దుమ్ము దూళి చేరుతోందన్నారు. ఇళ్లకు దగ్గరగా డంపింగ్ చేస్తే ఎక్కువ ఇబ్బందులు పడతామని పేర్కొన్నారు. కేరళ రాష్ట్రంలోని వాయనాడు ప్రాంతంలో వర్షాకాలంలో వచ్చిన ప్రమాదం మాదిరిగానే,ఇండ్ల పక్కనే పెద్ద ఎత్తున మట్టిని డంపు చేస్తే వర్షాకాలంలో బురద ప్రళయం వచ్చి ఇండ్లు మునిగిపోయే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తపరిచారు. ఓసిపి అధికారులపై చట్టపరయమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయం

నవతెలంగాణ-కాళేశ్వరం



పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లోని సీతానగర్‌లో ఉన్న శ్రీ సరస్వతి హైస్కూల్ లో గతంలో పని చేసిన కాళేశ్వరం గ్రామంకు చెందిన ఉపాధ్యాయుడు మానేం శ్రీనివాస్‌కు ఆర్థిక సాయం అందజేశారు. కాళేశ్వరంలో 2003 నుండి 2009 వరకు పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం కాళేశ్వరంలో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఉపాధ్య యుడు శ్రీనివాస్‌కు, వారి కుటుంబ సభ్యులు, పూర్వ ఉపాధ్యాయులు శ్రీ అయ్యాం గార్, తిరుపతి రెడ్డి, సత్యనారాయణ సమక్షంలో ఆర్థికసాయం అందజేశారు. పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడ సంతోషం అన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీధర్, కళావతి, మల్లేశ్వరి, సంతోష్, విజేయ్, నరేందర్, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

తుప్పు పడుతున్న కుట్టు మిషన్లు

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్యమాదిగ

నవతెలంగాణ-టేకుమట్ల

మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణి ఎప్పుడని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ ప్రశ్నించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మహిళల సంక్షేమం కోసం కుట్టు మిషన్‌లో శిక్షణ ఇప్పించి కుట్టు మిషన్లు పంపిణి చేయాలనీ ప్రతి మండలానికి సెర్ఫ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు అందించిందని అన్నారు. కానిఅసెంబ్లీ ఎన్నికల కోడ్ మూలంగా పంపిణి చేయలేదని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి సుమారు 15 నెలలు అవుతున్న వాటిని పంపిణి చేయడం లేదని, ఆ కుట్టుమిషన్లు గోదాముల్లో తుప్పు పట్టి పాడైపోతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మహిళలకు కుట్టు మిషన్లు అందించే విధంగా చర్యలు తీసుకుని, మహిళల పట్ల చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆశీర్వాదం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం మండలంలోని మల్లారం, అడ్వాలపల్లి, కిషన్‌రావుపల్లి గ్రామాల్లో పుత్రిక రచన-పృథ్వీరాజ్, సంధ్యారాణి-ప్రశాంత్, హర్షితపటేల్-పవన్‌కుమార్ వివాహాలు ఆదివారం ఘనంగా జరిగాయ. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకెష్, మండల అధ్యక్షుడు కుంభం రాఘవ రెడ్డి, మాజీ జెడ్పీడటీసీ గొనె శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, నాయకులు యాదగిరిరావు, కెవడా పడూరావు, తాజొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు న్యాయం చేయమంటే సస్పెండ్ చేస్తారా?

నవతెలంగాణ-వెంకటాపురం

బీసీ కులగణన సక్రమంగా చేయమంటే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తారా అని తెలంగాణ వాడ బలిజ సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎ ప్రభుత్వంలో ఉన్న అగ్రకుల వర్గాలకు చెందిన నాయకులు రాష్ట్రంలో ఉన్న బీసీ నాయకులను ఎదగడానికి చూస్తున్నారు అన్నారు. బీసీ ఐక్యత కొరకు పోరాడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం సరికాదని అన్నారు.

అప్పన్న హస్తం కోసం ఎదురుచూపు

నవతెలంగాణ-టేకుమట్ల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం రామకృష్టాపూర్ (వి) గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నాంపల్లి మహేష్ తాపీ మేస్త్రి పని చేసుకుంటూ భార్య పిల్లల్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల పనికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదంలో అతని తలకు బలమైన గాయం అయింది. ఆపరేషన్‌కు డబ్బులు లేక వారి కుటుంబం దాతుల సహాయం కోసం ఎదురు చూస్తోంది. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి స్పందించి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు దాతలు ఎవరైనా స్పందించి వైద్య సేవల నిమిత్తం సహాయం అందించాలని కోరుతున్నారు.